PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 195 | విజయవాడ, గురువారం 16 ఫిబ్రవరి 2023 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 16 February 2023 | Rs

రుణాలపై వడ్డీ రేట్లు పెంపు

- ఎఫ్‌డిలపైనా సవరింపు
- ఎస్‌బిఐ వెల్లడి

• లోపలి పేజీలో.. •

అదానీ వివాదం నుండి దృష్టి మళ్ళించేందుకే..

- కేంద్రంపై మెహబూబా ముఫ్తి విమర్శ

శ్రీనగర్ : నిరుద్యోగం, అదానీ వివాదం వంటి సమస్యలపై నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు మోడీ ప్రభుత్వం కాశ్మీర్‌ను ఉపయోగించుకుంటోందని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి బుధవారం విమర్శించారు. అదానీ వివాదంతో దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టం నుండి ప్రజల దృష్టిని మళ్ళించాలంటే వారికి జమ్మూ కాశ్మీర్, కూల్చివేత కార్యక్రమం వంటి అంశాలే దొరుకుతాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడంపై హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా, "వారు చేసేది ప్రకటనలు కాదు, అసత్య ప్రచారాలని వ్యాఖ్యానించారు. రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని, ప్రతి బ్యాంక్ ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చేసే వాగ్దానాలు కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసేవేనని అన్నారు. గతంలో జమ్మూ కాశ్మీర్ ప్రజలను జాతి వ్యతిరేకులుగా బిజెపి ముద్ర వేసిందని, ఇప్పుడు వారిని ఆక్రమణదారులుగా ముద్ర వేయడం ఆరంభించిందని విమర్శించారు.

శ్రమ జీవులపై కేంద్రం నిరంతర దాడిని

ప్రజలు ప్రతిఘటించాలి

- విస్తృత పోరాటాలతోనే మనుగడ
- వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు
- స్ఫూర్తిదాయకంగా ప్రారంభం

మహాసభలో మాట్లాడుతున్న విజయ రాఘవన్

జ్యోతిబసు నగర్ నుండి వల్లభనేని సురేష్

శ్రమ జీవులపై నిరంతరం దాడిచేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్ర పూరిత విధానాలను ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరా జ్యోతిబసునగర్ (శరత్‌శ్చంద్ర ఆడిటోరియం)లోని కుమార్ షిరాల్కర్, సారంగధర్ పాశ్వాన్ వేదికపై బుధవారం స్ఫూర్తిదాయకంగా ప్రారంభమైంది. ఈ సభలో ప్రారంభోపన్యాసం చేసిన ఆయన కేంద్ర ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులను తీవ్రంగా అణగదొక్కుతోందని అన్నారు. కరోనా కాలాన్ని కూడా పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించేందుకే ప్రధాని మోడీ ఉపయోగించారని చెప్పారు. ఈ కుట్ర పూరిత విధానాలను ప్రతిఘటిస్తేనే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని చెప్పారు. అంతకుముందు ఆయన సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుండి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయ రాఘవన్, బిమన్‌బసు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య, ఎఐకెఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజూకృష్ణన్, సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు జోహార్లర్పిస్తూ మహాసభ ప్రతినిధులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మహాసభ నిర్వహణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. అనంతరం ప్రారంభోపన్యాసం చేసిన విజయ రాఘవన్ మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి వెళ్లిపోతున్నారని, బిలియనీర్లు అంతకంతకూ పెరుగుతున్నారని తెలిపారు. ఉపాధిలేనివారి సంఖ్య 17 కోట్ల నుంచి 35 కోట్లకు చేరిందని వివరించారు. కోవిడ్ కాలం పేదల జీవనంపై తీవ్ర ప్రభావం చూపిందని, పెట్టుబడిదారులు దోచుకునేందుకు మోడీ ప్రభుత్వం ఈ కాలాన్ని ఉపయోగించిందని అన్నారు. పేదలు, కూలీలు నరకయాతన అనుభవించారని, వారిని కేంద్రం ఆదుకోకపోగా వారిపట్ల అమానవీయ పద్ధతులు అనుసరించిందని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన పేదలకు రాయితీలు ఇవ్వకపోగా వారి మరణాలకు కారణమైందని అన్నారు. ఇదేకాలంలో అదాని ప్రపంచంలో మూడో అతిపెద్ద ధనవంతుడిగా ఎదిగారని, మోడీ పూర్తి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ప్రజా పంపిణీ వ్యవస్థను దెబ్బతీస్తోందని, ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారని, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంఘాలను అన్ని రంగాల్లోకి జొప్పిస్తున్నారని అన్నారు. దోపిడీకి సహకరిస్తున్న బిజెపి ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత ఘర్షణలు రెచ్చగొడుతోందని వివరించారు. సాంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీసేందుకు బిజెపి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తోందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని కోరారు. ఒకవైపు దేశంలో బిజెపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే.. కేరళలోని వామపక్ష ప్రభుత్వం అక్కడి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిందని పేర్కొన్నారు. నగదు బదిలీ ద్వారా ఆకలి సమస్య లేకుండా చేసిందని, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బిజెపి తట్టుకోలేకపోతోందని, రకరకాల వేధింపులకు దిగుతోందని పేర్కొన్నారు. బిజెపి గద్దె దించడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిర్వహించాలని, ఈ క్రమంలో అందరినీ కలుపుకుపోవాలని సూచించారు. బెంగాల్లో ప్రజా ఉద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ముందుకెళుతోందని అన్నారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థపై తిరుగుబాట్లు వస్తున్నాయని, పశ్చిమదేశాల్లో తిరుగుబాట్లు, సమ్మెలే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. అభివృద్ధి చెందాయని చెప్పుకుంటున్న అమెరికా, జపాన్, యుకె లాంటి దేశాల్లోనూ నిరుద్యోగం పెరుగుతోందని, ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోందని అన్నారు. ప్రజాతంత్ర యుతంగా ఎన్నికైన బ్రెజిల్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బొల్సనారోనూ ఉపయోగించారని, ప్రజలు ఐక్యంగా నిలిచినందువల్లే అది సాధ్యం కాలేదని అన్నారు.

జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్‌తో కలిసి ఉక్కు పరిశ్రమ నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

'ఉక్కు'తో మహా నగరాలు

- 24 నెలల్లో మొదటి దశ పూర్తి
- రూ.700 కోట్లతో మౌలిక వసతులు కల్పన
- కడప ఉక్కు భూమి పూజ కార్యక్రమంలో సిఎం వైఎస్ జగన్ వెల్లడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

దేశంలో ఉక్కు పరిశ్రమలను ఏర్పాటు చేసిన ప్రాంతాలన్నీ మహానగరాలుగా రూపొందాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. జెఎస్‌డబ్ల్యు గ్రూఫ్ చైర్మన్ సజ్జన్ జిందాల్ సమక్షంలో కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లిలో బుధవారం ఉక్కు పరిశ్రమకు సిఎం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రం విజయనగర తరహాలో కడప జిల్లా ఉక్కు నగరంగా రూపాంతరం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. జెఎస్‌డబ్ల్యు గ్రూప్ దేశంలోనే రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో 28 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో అగ్రగామిగా నిలిచిందని, ఇటువంటి కంపెనీ చేతిలో కడప జిల్లాలోని ఉక్కు పరిశ్రమను పెట్టామని చెప్పారు. మొదటి దశను రూ.3,300 కోట్లతో 24 నెలల వ్యవధిలో, రెండవ దశ రూ.5000 కోట్లతో ఐదేళ్లలో పూర్తి చేస్తామన్నారు. స్టీల్‌ప్లాంట్‌తోపాటు, ఆగ్జిలరీ, ఎకోసిస్టమ్, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనకు రూ.700 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. 67వ జాతీయ రహదారికి 7.5 కి.మీ మేర నాలుగు వరుసల రహదారి అనుసంధానం, ప్రొద్దుటూరు-యర్రగుంట్ల మధ్య 10 కిలోమీటర్ల మేర రైల్వేలైన్, గండికోట జలాశయం నుంచి నీటి సరఫరా, తలమంచిపట్నం నుంచి 22 కెవి విద్యుత్ సదుపాయం కల్పించాల్సి ఉందన్నారు. దీంతోపాటు కొప్పర్తి పారిశ్రామికవాడలో ఇఎంసిలో 550 ఎకరాల్లో రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయన్నారు. ఫలితంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జగనన్న ఇండస్ట్రియల్ హబ్‌లో రూ.1100 కోట్ల పెట్టుబడులతో 11,500 మందికి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఇందుకుగానూ 155 ఎకరాల్లో హబ్ అడుగులు వేస్తోందన్నారు. ఫలితంగా రూ.18 వేలకోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తత్ఫలితంగా 1.75 లక్షల ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉపాధి అవకాశాల కోసం మిగతా 7లో

డిఇఒ సంతకం లేని సర్వీసు సర్టిఫికేట్ల

ఓట్లను తొలగించండి

- ఎంఎల్‌సి ఎన్నికల ఓటర్లజాబితాపై హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి- అమరావతి

ఎంఎల్‌సి ఎన్నికల ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఉపాధ్యాయ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో పరిశీలించాలని ఆదేశించింది. యుటిఎఫ్, ఎస్‌టియుల తరపున చలసాని అజయ్‌కుమార్, చలసాని వెంకట్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ మానవేందర్‌నాథ్ రాయ్ బుధవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా కడప-కర్నూలు, అనంతపూర్, ప్రకాశం-ఒంగోలు, నెల్లూరు ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న పలు అవకతవకలను పిటిషనర్ల తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. డిఇఒ సంతకం కూడా లేకుండా కొన్ని విద్యాసంస్థలు సర్వీసు సర్టిఫికేట్లు జారీ చేశాయని, వాటి ఆధారంగా ఓటుహక్కు ఇచ్చారని న్యాయవాదులు చెప్పారు. దీనికి సంబంధించిన పలు ఆధారాలను సమర్పించారు. దీంతో తీవ్రంగా స్పందించిన ధర్మాసనం ప్రతి సర్వీసు సర్టిఫికేట్‌ను క్షుణంగా పరిశీలించి, డిఇఒ సంతకాలు లేని వాటిని గుర్తించాలని పేర్కొంది. అలా గుర్తించిన వాటిని ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఆదేశించింది. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత రూపొందించిన జాబాతాను కోర్టులో సమర్పించాలని పేర్కొంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని ఉపాధ్యాయ సంఘాలు మొదటి నుండి ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో కొన్ని ఓట్లను తొలగించారు. అయినా, పెద్ద సంఖ్యలో అక్రమ ఓట్లు కొనసాగుతుండటం, కనీస విద్యార్హతలు లేని వారు కూడా ఉపాధ్యాయుల ఓటర్ల జాబితాలో స్థానం పొందడంతో ఆ సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి.

మాజీ మంత్రి కుతూహలమ్మ మృతి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

కుతూహలమ్మ (ఫైల్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి, డిప్యూటీ స్పీకర్ గుమ్మడి కూతుహలమ్మ (74) మరణించారు. వయోభారంతో తిరుపతి నగరంలోని రాయల్ నగర్‌లోని ఆమె స్వగృహంలో బుధవారం ఉదయం కన్నుమూశారు. వృతిరీత్యా ఆమె వైద్యురాలు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1985, 1989, 1999, 2004 ఎన్నికల్లో వేపంజేరి నియోజకవర్గం నుంచి, 2009లో గంగాధర నెల్లూరు నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలిచారు. 1992-1993 మధ్యకాలంలో నేదురుమల్లి జనార్ధనరెడ్డి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. గంగాధరనెల్లూరు మండలం వింజం పంచాయతీ వి.లక్ష్మిరెడ్డిపల్లి దళితవాడలో గురువారం అంత్యక్రియలు నిర్వహించనునట్లు కుటుంసభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ సంతాపం ప్రకటించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల అక్రమాలపై

ఎన్నికల కమిషన్ మౌనం తగదు

- ప్రవీణ్‌ప్రకాష్, ప్రతాపరెడ్డి, కల్పలతారెడ్డిలను నియంత్రించాలి
- టీచర్లపై వేధింపులను ఆపాలి
- రాజధానిపై మోసపూరిత ప్రకటనలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిల జోక్యాన్ని నియంత్రించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థులకు పాఠాలు చెబుతూ వారిలో మానసిక వికాసాన్ని పెంపొందించాల్సిన ఉపాధ్యాయులను ఆ పని చేయనీయకుండా ఫేషియల్ వంటి యాప్స్‌తోను, నాడు-నేడు పనులంటూ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోందని విమర్శించారు. ఎంఇఒలు, డిఇఒలు చేయాల్సిన పాఠశాల తనిఖీలను ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ చేస్తూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా చేస్తున్న ఈ వేధింపులను తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంకును సంతృప్తి పరిచేందుకు విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం అస్తవ్యస్తం చేస్తోందని అన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్‌లకు కట్టబెట్టేందుకే పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను పిల్లల ఎదురుగా అవమానించడం, సస్పెండ్ చేయడం వంటి చర్యలకు పూనుకుంటోందని అన్నారు. నూతన విద్యావిధానం పేరుతో ఒకటి, రెండు తరగతి పిల్లలకు ఏడెనిమిది పేజీలతో పరీక్షలు రాయించడం ఏమిటని ప్రశ్నించారు. 5వ తరగతి విద్యార్థులకు ఇప్పటిదాకా పుస్తకాలను అందించని పరిస్థితి ఉందన్నారు. ఇంగ్లీష్‌లో పాఠాలు చెబుతూ... తెలుగులో ప్రశ్నాపత్రాలు ఇస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి 40 రకాల రికార్డులను రాయిస్తూ, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలనే నిబంధన పెట్టారని అన్నారు. విద్యార్థులకిచ్చిన బైజూస్ యాప్‌లను తనిఖీచేసే పని కూడా టీచర్లకే అప్పగించారన్నారు. బైజూస్‌ను తెచ్చి పెట్టడంలోనే కార్పొరేట్ విద్యను ప్రోత్సహించడానికనేది అర్థమౌతోందని పేర్కొన్నారు. పుస్తకాల్లో వున్న సిలబస్‌కు బైజూస్‌లోని పాఠాలకు ఒకదానికొకటి సంబంధం లేదన్నారు. టీచర్ల పనంతా రాసుకోవడం, అప్‌లోడ్ చేసుకోవడంతోనే సరిపోతోందన్నారు. అప్‌లోడ్ చేయడం ఆలస్యమైతే మెమోలను అందుకోవాల్సి వస్తోందని, తక్షణమే ప్రభుత్వం టీచర్లపై వేధింపులను ఆపకపోతే ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. టీచర్లు స్వేచ్ఛగా పాఠాలు చెప్పడానికి, విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పటానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే పిల్లల నుంచి, వారి తల్లిదండ్రుల నుంచి కూడా ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రీనివాసరావు హెచ్చరించారు.

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికారపార్టీ ప్రలోభాలతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నా ఎన్నికల కమిషన్ స్పందించకుండా నిద్రపోతోందని మిగతా 7లో

పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్

- ప్రయాణికులంతా క్షేమం
- పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

పట్టాలు తప్పిన గోదావరి ఎక్స్‌ప్రెస్, యుద్ధప్రాతిపదికన జరుగుతున్న దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) బిబినగర్-ఘట్‌కేసర్ స్టేషన్ల మధ్య అంకుషాపూర్ సమీపంలో బుధవారం ఉదయం 6.10 గంటల మధ్య పట్టాలు తప్పింది. ఎస్ 4, ఎస్ 3, ఎస్ 2, ఎస్ 1 స్లీపర్ బోగీలతోపాటు ఒక జనరల్ బోగీ, లగేజీ కమ్ బ్రేక్ వ్యాన్ పట్టాలు తప్పిన వాటిలో ఉన్నాయి. పెద్ద ఎత్తున కుదుపు రావడంతో ఈ బోగీల్లోని ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. లోకో పైలెట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. రైలు గతిని పసిగట్టిన లోకో పైలెట్ నిమిషాల వ్యవధిలోనే బండిని అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే రైలు కొన్ని కిలోమీటర్లదూరం ప్రయాణం చేసింది. రైలు వేగం తక్కువగా ఉండడంతో ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని రైల్వే శాఖాధికారులు తెలిపారు. సహాయక, పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ (ఎఆర్‌టి), మెడికల్ రిలీఫ్ వ్యాన్ (ఎంఆర్‌వి)తో ఘటనా స్థలానికి చేరుకున్న ఎమెర్జెన్సీ సిబ్బంది, అధికారులు ప్రయాణికులకు సహకారం అందించారు. రైలును క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత దెబ్బతిన్న బోగీల్లోని ప్రయాణికులను ఇతర బోగీల్లోకి సర్దుబాటు చేశారు. ఉదయం 7.40 గంటలకు ప్రయాణికులతో అక్కడ నుంచి తిరిగి బయల్దేరిన ఆ రైలు ఉదయం 8.40 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇతర ఉన్నతాధికారుల పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో కాజీపేట-సికింద్రాబాద్ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం కాచిగూడ-నడికుడి (07791), నడికుడి-కాచిగూడ (07792), సికింద్రాబాద్-వరంగల్ (07462), వరంగల్-హైదరాబాద్ (07463), సికింద్రాబాద్-గుంటూరు (12706), గుంటూరు-సికింద్రాబాద్ (12705), సికింద్రాబాద్-రేపల్లె (17645) రైళ్లను రద్దు చేశారు. మరో 19 రైళ్లు పాక్షికంగా రద్దవ్వగా, ఆరు రైళ్లను దారి మళ్లించారు. ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్, నల్గొండ స్టేషన్లలో టికెట్ రీఫండ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు ట్రాక్ పునరుద్ధరణ పనులు రాత్రి తొమ్మిది గంటలకు పూర్తయ్యాయి. ఆ తర్వాత ఈ మార్గంలో రైళ్లను పునరుద్ధరించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం బయలుదేరవలసిన గోదావరి ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్-విజయవాడ మధ్య పాక్షికంగా రద్దయింది. విజయవాడ నుంచి విశాఖపట్నం బయలుదేరింది.

త్రిపురలో నేడు పోలింగ్

అగర్తలా : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 3337 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 28,14,584 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలోనూ వెబ్ కేస్టింగ్ సౌకర్యాన్ని కల్పించారు. 97 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా మహిళలే నిర్వహించనున్నారు. వికలాంగుల కోసం 44 స్టేషన్లను ఏర్పాటు చేశారు. శాసనసభలోని 60 స్థానాలకు మొత్తంగా 259 మంది అభ్యర్థులు బరిలో వున్నారు. 55 సీట్లకు బిజెపి పోటీ చేస్తుండగా, మిగిలిన ఐదు స్థానాల్లో దాని భాగస్వామ్య పక్షం ఐపిఎఫ్‌టి పోటీ చేస్తోంది. వామపక్ష సంఘటన 47 స్థానాలకు పోటీ చేస్తుండగా, మిగిలిన 13 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ పడుతోంది. తృణమూల్ కాంగ్రెస్ 13 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఓటర్లను ఓటు వేయనీయకుండా ఎవ్వరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం ప్రకటించింది.

ఐదేళ్లలో 2 లక్షల సహకార సంఘాలు

- 'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్'కు రూ.4,800 కోట్లు
- కేంద్ర మంత్రి వర్గ నిర్ణయాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాబోయే ఐదేళ్లలో రెండు లక్షల బహుళ ప్రయోజన పిఎసిఎస్, డెయిరీ, మత్స్య సహకార సంఘాలను స్థాపించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. దేశంలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, అట్టడుగు స్థాయి వరకు దాని పరిధిని పెంచడానికి ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గ సమావేశం బుధవారం జరిగింది. అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రులు అనురాగ్ సింగ్ ఠాకూర్, ఎస్ మురుగన్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. ప్రతి పంచాయతీలో ఆచరణీయ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఎసిఎస్), ప్రతి పంచాయతీ, గ్రామంలో ఆచరణీయ పాల సహకార సంఘాలు, ప్రతి తీరప్రాంత పంచాయతీ, గ్రామాలు, పెద్ద నీటి వనరులున్న పంచాయతీ, గ్రామాల్లో ఆచరణీయ మత్స్య సహకార సంఘాలు, ప్రస్తుతమున్న పిఎసిఎస్, డెయిరీ, మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వశాఖకు సంబంధించిన వివిధ పథకాలు నాబార్డ్, నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డిడిబి), నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌ఎఫ్‌డిబి) మద్దతుతో 'మొత్తం ప్రభుత్వ' విధానాన్ని ఉపయోగించి ఏకీకృతం చేసి, అమలు చేస్తామని పేర్కొన్నారు. పిఎసిఎస్, డెయిరీ, మత్స్య సహకార సంఘాలు తమ పారిశ్రామిక కార్యకలాపాలను వైవిధ్యపరచడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి, ఆధునీకరించడానికి ప్రారంభమవుతాయన్నారు. రైతు సభ్యులు తమ ఉత్పత్తులను మార్కెట్ చేయడానికి, ఆదాయాన్ని పెంచడానికి, గ్రామ స్థాయిలో రుణ సౌకర్యాలు, ఇతర సేవలను పొందేందుకు అవసరమైన యంత్రాంగాలు సృష్టించనున్నట్లు పేర్కొన్నారు.

'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్'కు రూ.4,800 కోట్లు

2022-23 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను కేంద్ర ప్రాయోజిత పథకం-'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్' (వివిపి)కు రూ.4,800 కోట్లు ఆర్థిక కేటాయింపులతో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని వారి స్థానిక స్థానాల్లో ఉండేలా ప్రజలను ప్రోత్సహించడంలోనూ, ఈ గ్రామాల నుంచి వలసలను తిప్పికొట్టడంతోపాటు సరిహద్దు భద్రతను మెరుగుపరచడంలోనూ మిగతా 7లో

పోరాటాలతోనే స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ



పోరాటాలతోనే స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంనాటికి 734వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డి.దేముడు మాట్లాడుతూ.. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న ఉక్కు కర్మాగారాన్ని అమ్ముతుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు.

కేంద్రంలోని మోడీ సర్కారు ప్రభుత్వ రంగాన్ని సర్వనాశనం చేయడానికి పూనుకుందని, కార్మిక వర్గాన్ని ఐక్య పరిచి బిజెపికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దీక్షలో డి.రమేష్, ఎంకెవి.రాజేశ్వరరావు, జి.ఆనంద్, టిఎం.మోహన్‌కుమార్, వర్మ, జివి.రమణారావు, కెఆర్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

2 రోజులే అసెంబ్లీ ! 21, 22 తేదీల్లో నిర్వహణ?

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను ఈ నెలలోనే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అది కూడా కేవలం రెండు రోజుల్లోనే ముగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నెల 21, 22వ తేదీల్లో అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు తెలుస్తోంది. దీనిపై శాసనసభ అధికారులు, భద్రతాధికారులతో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు చర్చించినట్లు సమాచారం. వచ్చే నెలలో జరగనున్న గ్లోబల్ పెట్టుబడుల సదస్సు ముగిసిన తరువాత మార్చి 5, 6వ తేదీల్లో అసెంబ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ నెలలోనే శాసనసభ నిర్వహించి, రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించడం, పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలు, కల్పించే సౌకర్యాలపై ప్రకటనలు చేయడం ద్వారా తరువాత గ్లోబల్ సదస్సుకు వెళ్లాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

వైసిపి నిర్ణయాలతో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి- గోకవరం, జగ్గంపేట

గోకవరంలో మాట్లాడుతున్న చంద్రబాబు

వైసిపి ప్రభుత్వం అనుసరిస్తోన్న అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అధోగతి పాలయ్యిందని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. తొలుత మధురపూడి విమానాశ్రయం నుంచి గోకవరం, కోరుకొండ మీదుగా జగ్గంపేట చేరుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఆయన రోడ్‌షోలో మాట్లాడారు. సిఎం జగన్ ఇప్పుడు ప్రజల ఇళ్లపై నువ్వే మా నమ్మకం అని కొత్తగా స్టిక్కర్‌లు వేస్తాడట.. 'నువ్వే మా నమ్మకం కాదు.. నువ్వే మా దరిద్రం' అని ప్రజలు అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలకు ప్రధాన కారకుడైన వారే మీ నమ్మకం అంటూ స్టిక్కర్ వేస్తాడట అని ఎద్దేవా చేశారు. ఏమారితే ప్రజల ముఖాలకు కూడా రంగులు వేసే వ్యక్తి జగన్ అని విమర్శించారు. ప్రజలపై 45 రకాల పన్నులు వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని మండిపడ్డారు. జగన్‌రెడ్డి విధానాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందని విమర్శించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమ రావడం లేదని, ఉన్న పరిశ్రమలు మూత పడుతున్నాయని చెప్పారు. ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఇవ్వడం కూడా గగనమైపోతోందన్నారు. రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వానికి విక్రయించినప్పటికీ సొమ్ములు రావడం లేదని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం చెప్పాలని కోరారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత టిడిపి తీసుకుంటుందని తెలిపారు. నిర్వాసితులకు సంబంధించి వెయ్యి ఎకరాల పరిహారాన్ని బోగస్ పట్టాలతో వైకాపా నేతలు కొట్టేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు పెందుర్తి వెంకటేష్, వంతల రాజేశ్వరి, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు. తొలుత మధురపూడి ఎయిర్‌పోర్ట్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు.

3 నెలల్లో ప్లాస్టిక్‌ను అరికట్టాలి

- కాలుష్యకారక పరిశ్రమలపై సమగ్ర పర్యవేక్షణ
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిషేధిత ప్రమాణాలతో కూడిన ప్లాస్టిక్ వినియోగాన్ని మూడు నెలల్లో పూర్తిగా అరికట్టాలని అధికారులను పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. ఎపి కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై పూర్తిస్థాయి పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. మానవాళికి హాని కలిగించేలా, పర్యావరణానికి విఘాతం ఏర్పడేలా కాలుష్యం విడుదల చేస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆయా పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధిచేసి హానికర రసాయనాలను పూర్తిగా తొలగించిన తరువాతే బయటకు వదిలేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లను పరిశ్రమలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 కేటగిరిల్లో 307 పరిశ్రమలు ఇప్పటికే ఎపిపిసిబి పరిధిలో నిత్యం కాలుష్య నియంత్రణ ప్రమాణాలపై ఆన్‌లైన్ ద్వారా సమాచారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఏ పరిశ్రమలోనైనా కాలుష్యం ప్రమాణాలకు భిన్నంగా వెలువడితే వెంటనే పిసిబి అధికారులు సదరు పరిశ్రమలను అప్రమత్తం చేయడానికి వీలవుతోందని పేర్కొన్నారు. ఇదే విధానాన్ని అన్ని పరిశ్రమలకూ వర్తింపజేయాలని చెప్పారు. ఇప్పటికే ఇండస్ట్రియల్ పొల్యూషన్ మానిటరింగ్, హజార్డ్ వేస్ట్, బయోవేస్ట్, ఇ-వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్, బ్యాటరీ వేస్ట్, ఫ్లైయాష్ విభాగాల్లో పిసిబి అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రమాణాలను పాటించని సంస్థలపై ఇప్పటి వరకు రూ.20.30 కోట్లు జరిమానాలు విధించామని, నోటీసులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్‌ప్రోగ్రామ్ (ఎన్‌క్యాప్) కింద రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐఐటి తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీ, ఎన్ఎఆర్ఎల్, సిఎస్ఐఆర్, ఎన్ఇఇఆర్ఐ, ఐఐటి మద్రాస్ ద్వారా రాష్ట్రంలోని పలుచోట్ల గాలి కాలుష్యంపై అధ్యయనం జరుగుతోందన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే బయోవ్యర్థాలను నిర్దిష్ట ప్రమాణాల మేరకు డిస్పోజ్ చేస్తున్నారో లేదో పరిశీలించే విధానాలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ సమీర్ శర్మ, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, కార్యదర్శి సభ్యులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కన్ఫ్యూజ్ లేదు 3 రాజధానులే

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని, మూడు రాజధానుల అజెండాకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బుగ్గన చెప్పింది కూడా అదేనని, అయితే ఆయన వాఖ్యలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్రానికి వికేంద్రీకరణ అవసరమన్నారు. రాజధానిపై కేంద్రం వేసిన శివరామకృష్ణ కమిటీ నివేదికను చంద్రబాబు పట్టించుకోలేదని అన్నారు. వికేంద్రీకరణకే తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఉన్నతమైన చట్టసభ ఇక్కడే ఉంటుందని, అది శాసన రాజధానిగా ఉంటుందని అన్నారు. మండలి, అసెంబ్లీ ఇక్కడే ఉంటాయని తెలిపారు. మంత్రివర్గం, సెక్రటేరియట్ విశాఖలో ఉంటాయని అన్నారు. కర్నూలులో న్యాయ రాజధాని ఉంటుందని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రసంగంలో ఎక్కడా వివాదం లేదన్నారు. హైకోర్టు కర్నూలులో వస్తుందని, బెంచ్ మరో చోట వస్తుందనే అంశాన్నే బుగ్గన చెప్పారని అన్నారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలో ఉందని ఇవే అంశాలను కోర్టుకు నివేదిస్తామని తెలిపారు.

పలు రైళ్లు రద్దు.. మరికొన్ని దారి మళ్లింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో దెబ్బతిన్న ట్రాక్ పునరుద్ధరణ పనుల నేపథ్యంలో బుధవారం పలు రైళ్లను రద్దు చేశామని, మరికొన్నింటిని దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ మేరకు సిపిఆర్ఓ రాకేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రద్దు చేసిన రైళ్లలో హైదరాబాద్ - ఖాజీపేట (07758), సికింద్రాబాద్ - భద్రాచలం రోడ్డు (17659), పాక్షికంగా రద్దు చేసిన వాటిలో హైదరాబాద్-విశాఖపట్నం (12728), విశాఖపట్నం-హైదరాబాద్ (12727), రేపల్లె-సికింద్రాబాద్ (17646), విశాఖపట్నం-హెచ్ఎస్ నాందేడ్ (20811), హెచ్ఎస్ నాందేడ్-విశాఖపట్నం (20812) రైళ్లు ఉన్నాయి. దారి మళ్లించిన రైళ్లలో తిరుపతి-హెచ్ నిజాముద్దీన్ (12707), లింగంపల్లి-తిరుపతి (12734), యశ్వంత్‌పూర్-కోర్బ (11251), హైదరాబాద్-చెన్నై సెంట్రల్ (12604) రైళ్లు ఉన్నాయి. రీ షెడ్యూలింగ్ రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం (20834), సికింద్రాబాద్-భువనేశ్వర్ (17016), సికింద్రాబాద్-తిరుపతి (12732), సికింద్రాబాద్-మన్మాడ్ (17064) రైళ్లు ఉన్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

పత్రికల్లో పెయిడ్ ఆర్టికల్స్‌పై పరిశీలనకు మానిటరింగ్ కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి)ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం పదో తేదీన ఉన్న జిఓ ఆర్‌టి నెంబరు 310ని బుధవారం వెలుగులోకి తీసుకొచ్చింది. ఎన్నికల నేపథ్యంలో వార్తల ముసుగులో పెయిడ్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేయడానికి కమిటీని నియమించడంతోపాటు పెయిడ్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసే చర్యలపై కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పేర్కొంది. జిల్లాల్లో ఏర్పాటైన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలు ఎన్నికల సమయంలో జిల్లాలోని అన్ని వార్తా పత్రికలు, టివి ఛానెల్స్‌లో రాజకీయ ప్రకటనలను గుర్తించడం కమిటీలు చేయనున్నాయి. పెయిడ్ ఆర్టికల్‌గా గుర్తించిన వాటి విషయంలో ఆయా అభ్యర్థులు 48 గంటల్లోగా అప్పీల్ చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అప్పీల్ వార్తలపై సుమోటోగా కూడా కేసులను తీసుకోవచ్చని, సంబంధిత రిటర్నింగ్ అధికారిని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆదేశించవచ్చని, తుది నిర్ణయం రాష్ట్ర కమిటీదేనని స్పష్టం చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా ఎన్నికల ప్రధానాధికారి, రాష్ట్రంలో పిఐబి/బిఒసి నుంచి ఎడిజి/డైరెక్టర్ స్థాయి అధికారి, ఎంసిఎంసి కోసం నోడల్ అధికారి డిజి(జోన్) అండ్‌బి మంత్రిత్వశాఖ ద్వారా నామినేటెడ్ చేస్తారన్నారు. ఎన్నికల సంఘంతో నియమించబడిన ఏదైనా పరిశీలకుడు మీడియా ఇన్‌ఛార్జిలో అడిషనల్ /జెటి సిఇఒ (సభ్యకార్యదర్శి)లను సిఇఒ ద్వారా ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయి మీడియా కమిటీలో ఛైర్మన్‌గా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు ఎంకె మీనా, నోడల్ ఆఫీసరుగా ఐఐఎస్ ఎంఅండ్‌సి ఆఫీసరు టిహెచ్ నీరాజ్, మెంబరుగా జనరల్ అబ్జర్వరు ఫర్ గ్రాడ్యుయేట్స్ ఎపిఎల్‌సి, మెంబరుగా అడిషనల్ డైరెక్టర్‌గా ఎల్ స్వర్ణలత, డిప్యూటీ డైరెక్టర్ డిడికె, పి రత్నాకర్, జర్నలిస్టుల నుంచి ఒక ప్రతినిధి, మెంబరు సెక్రటరీగా అడిషనల్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసరు ఎ వెంకటేశ్వరరావు, రీజినల్ ఇన్‌ఫర్మేషన్ పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరును నియమించారు.

సిజేరియన్లు ప్రాణాంతకం : కృష్ణబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రాణాంతకరంగా మారుతున్న సిజేరియన్ ఆపరేషన్ల జోలికి పోవద్దని వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబు హెచ్చరించారు. సహజసిద్ధమైన రీతిలో ప్రసవాలు జరిగేలా చూడాలని చెప్పారు. అధిక సిజేరియన్ ప్రసవాలు చేస్తే ఆరోగ్యశ్రీ గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. తల్లీబిడ్డ ఆరోగ్యానికి ఇబ్బంది ఏర్పడే తప్పనిసరి పరిస్థితుల్లోనే సిజేరియన్‌కు ఉపక్రమించాలని గైనకాలజిస్టులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు హితవు పలికారు. వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశంలోనే అధిక సిజేరియన్ ఆపరేషన్లు రాష్ట్రంలో జరగడం అవమానకరమని తెలిపారు. డబ్ల్యుహెచ్ఒ నిబంధనల ప్రకారం 10 నుంచి 15 శాతం మేర మాత్రమే సిజేరియన్లు జరగాలని చెప్పారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో 42.7 శాతం ప్రసవాలలో సిజేరియన్లు జరిగాయని, జాతీయ స్థాయిలో పోల్చితే ఇది 17 శాతమని తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా ఆస్పత్రుల్ని నడపొద్దని, సహజసిద్ధమైన రీతిలో ప్రసవాలు జరిగేలా డాక్టర్లు అవగాహన కల్పించాలని చెప్పారు. భవిష్యత్తులో సిజేరియన్ ఆపరేషన్లు గణనీయంగా తగ్గాలని పేర్కొన్నారు. ఈ అంశంపై గ్రామస్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అధికశాతం సిజేరియన్లు జరగడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. గర్భధారణ ఆరంభం నుంచి సరైన కౌన్సిలింగ్‌తో పాటు పోషకాహారాన్ని అందజేసి సరైన పర్యవేక్షణ కొనసాగిస్తే సుఖ ప్రసవాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో ఆ శాఖ కమిషనర్ జె నివాస్, డిఎంఇ కమిషనర్ వినోద్ కుమార్, ఆరోగ్యశ్రీ సిఇఒ ఎంఎన్ రేందిరప్రసాద్ వర్చువల్‌గా పాల్గొన్నారు.

ఆపరేషన్ స్వేచ్ఛతో 285 మందికి విముక్తి : సిఐడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వెట్టి చాకిరీ నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా సిఐడి ఆధ్వర్యాన ఈ నెల 9 నుంచి 15 వరకు జరిగిన ఆపరేషన్ స్వేచ్ఛలో మొత్తం 285 మంది చిన్నారులకు విముక్తిని కల్పించినట్లు సిఐడి చీఫ్ ఎన్ సంజయ్ తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం మంగళగిరిలోని సిఐడి కార్యాలయంలో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వెట్టి చాకిరీ నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, వ్యక్తిగత హక్కులు, స్వేచ్ఛ అనే అంశాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

ఎపి ఉద్యోగ సంఘానికి ప్రభుత్వ నోటీసుపై స్టే

ప్రజాశక్తి-అమరావతి

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలకు ప్రభుత్వం జారీ చేసిన నోటీసుల అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగ సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా సంఘం నేతలు గవర్నరును కలిసి వినతిపత్రం ఇచ్చారని చెప్పి ప్రభుత్వం వారికి నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను అవమానించే తీరిలో మాట్లాడినందున సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయరాదో వివరించాలంటూ సంఘం నేతలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిని సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ రవినాథ్ తిల్హరీ బుధవారం విచారణ చేపట్టారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నోటీసుల అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. షోకాజ్ నోటీసులను చట్ట విరుద్ధంగా ప్రకటించాలంటూ ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవి సూర్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారణ చేపట్టింది.

గతంలో విచారణ నేపథ్యంలో బుధవారం మధ్యంతర ఉత్తర్వుల్ని జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసు భావ ప్రకటన స్వేచ్ఛను హరించేదిగా ఉందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉద్యోగుల సంఘం గుర్తింపును రద్దు చేయాలని ముందస్తుగా ఒక నిర్ణయానికి వచ్చి షోకాజ్ నోటీసు ఇచ్చినట్లుగా ఉందని అభిప్రాయపడింది. నోటీసు జారీకి కారణాలు కూడా పేర్కొనలేదని తప్పుపట్టింది. అందుకే స్టే ఇస్తున్నట్లు వెల్లడించింది. విచారణను మార్చి 23కు వాయిదా వేసింది. ఈలోగా ప్రభుత్వం పూర్తి వివరాలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది.

టిటిడి వార్షిక బడ్జెట్ 3500 కోట్లు..!

ప్రజాశక్తి- తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్ రూ.3500 కోట్లను ప్రవేశపెట్టినట్లు తెలిసింది. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 2023-24 వార్షిక బడ్జెట్ రూ.3,500 కోట్లకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. అలిపిరి వద్ద స్పిర్చువల్ సిటీ నిర్మాణానికి రూ.120 కోట్లు, లడ్డుపోటు యాంత్రీకరణ, తమిళనాడులోని ఉల్లందురుపేట,యానంలో టిటిడి ఆలయ నిర్మాణానికి నిధుల కేటాయింపుకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం లడ్డూ ప్రసాదాల పంపిణీకోసం మరిన్ని కౌంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.

kotak® కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలడ్ (ఈ)), ముంబాయి-400097 www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇక్కడ నిర్వహించబడుతుంది:-

తేది: 24-ఫిబ్రవరి-2023 & 27-ఫిబ్రవరి-2023 & 28-ఫిబ్రవరి-2023 సమయం: ఉ.11.00 గం.లకు ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్/ఎపిఎసి	పార్టీ పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2443173	మాధురి మన్నెం	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	97.70	27-Feb-23
GLN2440055	షేక్ బషీర్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	11.50	27-Feb-23
GLN2400575	షేక్ ఇర్ఫాన్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	21.50	27-Feb-23
GLN2389658	విశ్వనాధుని ఫణి శేఖర్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	96.50	27-Feb-23
GLN2420156	యరమల ఫ్రాన్సిస్	ఎపి	విజయవాడ	అరండల్‌పేట	27.50	27-Feb-23
GLN2410747	నడింపల్లి వెంకట సత్య సూర్యనారాయణ రాజు	ఎపి	విజయవాడ	భీమవరం	38.70	27-Feb-23
GLN2126162	ఎస్ భాస్కర్నాయక్	ఎపి	విజయవాడ	బుక్కాపట్నం	27.10	24-Feb-23
GLN2246066	ఎన్ హసీనా	ఎపి	విజయవాడ	చిత్తూరు	34.00	24-Feb-23
GLN2310540	తుమ్మిశెట్టి క్రాంతి	ఎపి	విజయవాడ	కడప	48.40	24-Feb-23
GLN2220809	గాంధారి రఘునాథ్	ఎపి	విజయవాడ	దానవాయిపేట	11.10	28-Feb-23
GLN2228188	గాంధారి రఘునాథ్	ఎపి	విజయవాడ	దానవాయిపేట	42.80	28-Feb-23
GLN2399458	గాంధారి రఘునాథ్	ఎపి	విజయవాడ	దానవాయిపేట	64.70	28-Feb-23
GLN2427485	ఈసయ్య సాయి రామ్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	13.20	28-Feb-23
GLN2190185	అరియపల్లి నరేష్ కుమార్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	13.80	28-Feb-23
GLN2334181	దుద్దె జయ ప్రసాద్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	131.20	28-Feb-23
GLN2408139	కొప్పు వెంకట అభిరామ్ నర్సింగరావు	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	18.40	28-Feb-23
GLN2272470	పెయ్యాల నాగేశ్వరరావు	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	11.90	28-Feb-23
GLN2249730	సాయికృష్ణ దుర్గా ప్రసాద్ పెనుమత్స	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	56.90	28-Feb-23
GLN2418464	వాన బాలకృష్ణ	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	50.10	28-Feb-23
GLN2211435	చేబ్రోలు రత్నంరాజు	ఎపి	విజయవాడ	గాజువాక	46.40	28-Feb-23
GLN2233409	గరుడాచలం రంగనాథం	ఎపి	విజయవాడ	గాజువాక	31.90	28-Feb-23
GLN2303410	గీతా బండి	ఎపి	విజయవాడ	గాజువాక	13.10	28-Feb-23
GLN2248068	గొట్టుముక్కల రమేష్ రాజు	ఎపి	విజయవాడ	గాజువాక	30.10	28-Feb-23
GLN2319403	నరేష్ మారిశెట్టి	ఎపి	విజయవాడ	గాజువాక	292.00	28-Feb-23
GLN2442172	జగన్నాదం శరమ్మ	ఎపి	విజయవాడ	గిద్దలూరు	52.00	24-Feb-23
GLN2416627	ఉప్పుతోళ్ల శివ రంగ	ఎపి	విజయవాడ	గిద్దలూరు	24.80	24-Feb-23
GLN2405527	జిఎల్‌వి ప్రసాద్	ఎపి	విజయవాడ	కదిరి	70.80	24-Feb-23
GLN2506985	దాసరి సూర్యనారాయణ	ఎపి	విజయవాడ	కాకినాడ	28.10	27-Feb-23
GLN2360543	సి మునీర్ అహమ్మద్	ఎపి	విజయవాడ	కర్నూలు	502.00	27-Feb-23
GLN2360900	సయ్యద్ సాదిక్ పీర్	ఎపి	విజయవాడ	కర్నూలు	30.70	27-Feb-23
GLN2329203	అనిపెద్ది సౌజన్య కుమార్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	7.10	28-Feb-23
GLN2339635	అనిపెద్ది సౌజన్య కుమార్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	15.90	28-Feb-23
GLN2327070	కలపాల సంతోష్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	14.20	28-Feb-23
GLN2367742	సుంకర రూపేంద్ర వర్మ	ఎపి	విజయవాడ	లబ్బీపేట	13.10	28-Feb-23
GLN2280283	తలకోల శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	లబ్బీపేట	15.99	28-Feb-23
GLN2145259	గణపతిరాజు మాధవి	ఎపి	విజయవాడ	లలితానగర్	32.30	28-Feb-23
GLN2234467	కర్రి నవీన్ కుమార్	ఎపి	విజయవాడ	లలితానగర్	73.20	28-Feb-23
GLN2304854	వెలిశెట్టి జోగారావు	ఎపి	విజయవాడ	లలితానగర్	11.50	28-Feb-23
GLN2360920	ఆకుల చంద్రమౌళి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	15.20	24-Feb-23
GLN2378432	శ్రీశైలం నవీన్ గౌడ్	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్డు	35.10	24-Feb-23
GLN2451903	ఇంద్రబులెట్ రాజు తంగిరాల	ఎపి	విజయవాడ	మార్కాపురం	55.30	24-Feb-23
GLN2278254	నాగేశ్వరరావు అరిగల	ఎపి	విజయవాడ	మార్కాపురం	21.10	24-Feb-23
GLN2173481	బోడ గిరీష్ కుమార్	ఎపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	8.50	13-Sep-22
GLN2231913	బోడ గిరీష్ కుమార్	ఎపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	20.30	27-Feb-23
GLN2260240	బోడ గిరీష్ కుమార్	ఎపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	14.00	27-Feb-23
GLN2382946	షేక్ గిరీషా	ఎపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	38.20	27-Feb-23
GLN2245268	కాసరగడ్డ వెంకట నరేంద్ర	ఎపి	విజయవాడ	నందిగామ	56.10	27-Feb-23
GLN2432537	పాములపాటి బాలాజీ	ఎపి	విజయవాడ	నందిగామ	23.10	27-Feb-23
GLN2435226	శ్రీరామినేని శివరామకృష్ణ	ఎపి	విజయవాడ	నందిగామ	19.50	27-Feb-23
GLN2445995	కనగాని గౌరీ లక్ష్మి తేజ	ఎపి	విజయవాడ	నంద్యాల	89.20	24-Feb-23
GLN2431666	నల్లగట్ల వెంకట సుబ్బ ప్రవీ కుమార్	ఎపి	విజయవాడ	నంద్యాల	26.80	24-Feb-23
GLN2445566	సయ్యద్ మహమ్మద్ మసూద్	ఎపి	విజయవాడ	నంద్యాల	14.20	24-Feb-23
GLN2328159	కంజుల శ్రీనివాసరెడ్డి	ఎపి	విజయవాడ	నరసరావుపేట	26.60	24-Feb-23
GLN2399289	పెర్ల లక్ష్మయ్య	ఎపి	విజయవాడ	నరసరావుపేట	36.10	24-Feb-23
GLN2403843	లెక్కల పార్వతి	ఎపి	విజయవాడ	నెల్లూరు	152.30	28-Feb-23
GLN2416125	లెక్కల ప్రసాద్	ఎపి	విజయవాడ	నెల్లూరు	49.98	28-Feb-23
GLN2356850	మారెళ్ల మధు సూధన్ రెడ్డి	ఎపి	విజయవాడ	నెల్లూరు	47.73	28-Feb-23
GLN2360784	మారెళ్ల మధు సూధన్ రెడ్డి	ఎపి	విజయవాడ	నెల్లూరు	52.89	28-Feb-23
GLN2363960	మారెళ్ల మధు సూధన్ రెడ్డి	ఎపి	విజయవాడ	నెల్లూరు	42.94	28-Feb-23
GLN2415254	నులక రంగారావు	ఎపి	విజయవాడ	నెల్లూరు	23.88	28-Feb-23
GLN2401262	వేలూరి శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	ఒంగోలు	22.10	24-Feb-23
GLN2410992	దాశరథి సాహుకార	ఎపి	విజయవాడ	పార్వతీపురం	24.60	27-Feb-23
GLN2256387	పాటిమీద దివాకరరావు	ఎపి	విజయవాడ	పార్వతీపురం	61.80	27-Feb-23
GLN2366177	బి మాలిక్	ఎపి	విజయవాడ	పెనుకొండ	21.10	24-Feb-23
GLN2433040	ఎస్ మారుతి	ఎపి	విజయవాడ	పెనుకొండ	32.00	24-Feb-23
GLN2429700	కొనాడ త్రినాధ్	ఎపి	విజయవాడ	రామ్‌నగర్	72.40	27-Feb-23
GLN2391557	అన్నదేవర నాగ శివాజీ	ఎపి	విజయవాడ	రావులపాలెం	8.50	27-Feb-23
GLN2360355	చింతపల్లి శ్యామల జయకుమారి	ఎపి	విజయవాడ	రావులపాలెం	47.50	27-Feb-23
GLN2256483	కూసుమంచి పవన్ కుమార్	ఎపి	విజయవాడ	రావులపాలెం	29.17	27-Feb-23
GLN2391542	పిల్లి రాజు	ఎపి	విజయవాడ	రావులపాలెం	7.70	27-Feb-23
GLN2363700	తమళ్ల నాగేశ్వరరావు	ఎపి	విజయవాడ	రావులపాలెం	16.60	27-Feb-23
GLN2170007	కొత్తమాసు యు వి కృష్ణారావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	23.10	27-Feb-23
GLN2248820	ఫణి కుమార్ తుమ్మల	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	79.50	27-Feb-23
GLN2095668	అభిషేక్ ముయిదా	ఎపి	విజయవాడ	సీతమ్మధార	31.80	27-Feb-23
GLN2154154	అభిషేక్ ముయిదా	ఎపి	విజయవాడ	సీతమ్మధార	24.70	27-Feb-23
GLN2281641	అభిషేక్ ముయిదా	ఎపి	విజయవాడ	సీతమ్మధార	50.00	27-Feb-23
GLN2286410	అభిషేక్ ముయిదా	ఎపి	విజయవాడ	సీతమ్మధార	90.10	27-Feb-23
GLN2417430	అత్తిలి వాసు	ఎపి	విజయవాడ	సీతమ్మధార	24.80	27-Feb-23
GLN2362530	గజ్జల సుబ్బారావు	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	59.60	28-Feb-23
GLN2329589	జొన్నల రాజేష్	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	32.00	28-Feb-23
GLN2447626	పసగొడుగుల అయ్యప్ప శివ రామ్ కుమార్	ఎపి	విజయవాడ	తాడేపల్లి గూడెం	41.10	28-Feb-23
GLN2316583	అనిల్ కుమార్ గోటేటి	ఎపి	విజయవాడ	తణుకు	40.80	28-Feb-23
GLN2338750	వెంకట రాంబాబు బారిక	ఎపి	విజయవాడ	తణుకు	8.90	28-Feb-23
GLN2423588	అనుమోలు భాను ప్రకాష్	ఎపి	విజయవాడ	తెనాలి	33.00	28-Feb-23
GLN2443081	బెజవాడ దాసు	ఎపి	విజయవాడ	తెనాలి	11.90	28-Feb-23
GLN2443859	జవ్వాది సుధీర్	ఎపి	విజయవాడ	తెనాలి	16.10	28-Feb-23
GLN2419900	ప్రఫుల్ల శేఖర్ జాస్తి	ఎపి	విజయవాడ	తెనాలి	76.50	28-Feb-23
GLN2443212	షేక్ ఫయాజ్ బాషా	ఎపి	విజయవాడ	తెనాలి	25.70	28-Feb-23
GLN2419185	వేజండ్ల రాజేశ్వరి	ఎపి	విజయవాడ	తెనాలి	21.90	28-Feb-23
GLN2434018	ఈర్ల పవన్ కుమార్	ఎపి	విజయవాడ	తిరుపతి	33.50	24-Feb-23
GLN2265409	కె బద్రీనాథ్	ఎపి	విజయవాడ	తిరుపతి	242.00	24-Feb-23
GLN2440243	మాదాసు కాశివిశ్వనాధ	ఎపి	విజయవాడ	తిరుపతి	36.70	24-Feb-23
GLN2376112	ఎన్ గజ లక్ష్మి	ఎపి	విజయవాడ	తిరుపతి	133.50	24-Feb-23
GLN2311589	నాగార్జున కుమార్ డి	ఎపి	విజయవాడ	తిరుపతి	385.30	24-Feb-23
GLN2314003	సంపత్ సీతాలక్ష్మి	ఎపి	విజయవాడ	తిరుపతి	32.70	24-Feb-23
GLN2424034	షేక్ సబీబ్ బాషా	ఎపి	విజయవాడ	తిరుపతి	17.50	24-Feb-23
GLN2299714	చెరువు రాజశేఖర్	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	20.70	27-Feb-23
GLN1824538	రావాడ స్వామి రాజు	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	15.70	27-Feb-23
GLN2439456	వడిగి మీనకేతన దాస్	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	71.10	27-Feb-23
GLN1775750	పెద్దాడ రాజేష్	ఎపి	విజయవాడ	వాల్టేర్	23.70	27-Feb-23
GLN2401335	సతివాడ సాయికుమార్	ఎపి	విజయవాడ	వాల్టేర్	9.90	27-Feb-23

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్ధించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఫోన్ : 9160017918

HDFC BANK We understand your world

రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-తింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ పోలీయో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు పబ్లిక్ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ది బ్యాంకు) యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ ఒప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి 23 ఫిబ్రవరి 2023న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించడాని/పారవేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర. సం.	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీతల పేర్లు	12 ఫిబ్రవరి 2023 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు యొక్క తేదీ
1	XXXX1156	రాధాకృష్ణ మూర్తి దైవల	58,227.87	14-Feb-23
2	XXXX5087	పొంచాల వీర రాఘవేంద్రరావు	35,509.62	14-Feb-23
3	XXXX1937	కొప్పురావూరి అవినాష్	4,682.19	14-Feb-23
4	XXXX5208	బండారు అనంతలక్ష్మి	171,672.63	14-Feb-23
5	XXXX7072	దేవాదుల వెంకటేశ్వర్లు	183,416.13	8-Feb-23
6	XXXX9896	కె. విశ్వనాథ్	70,056.95	14-Feb-23
7	XXXX7219	గుడె పరమేశ్వరరావు	306,910.48	14-Feb-23
8	XXXX4394	వెట్చ సుజాత	4,211.00	14-Feb-23

తేదీ: 16.02.2023 సం/-
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

ప్రవీణ్‌రెడ్డిపై ఫిర్యాదు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తిరుపతి జిల్లా చిల్లకూరు జడ్‌పిటిసి మన్నెం శీనయ్య కుర్చీపై మూత్రవిసర్జన చేయించి, కులం పేరుతో దుర్భషలాడిన ముత్యాలపాడు గ్రామం వైసిపి పంచాయతీ నాయకుడు ప్రవీణ్‌రెడ్డిపై చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం శీనయ్య మీడియాతో మాట్లాడారు. దళితులు రాజకీయంగా ఎదుగుతుంటే ప్రవీణ్‌రెడ్డి సహించేవాడు కాదన్నారు. గతంలో టిడిపిలో ఉన్నప్పుడు తాను వైసిపి సర్పంచ్‌గా ఉన్నానని, పంచాయతీ అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలిపారు. తీరా వైసిపిలో చేరి ఎంపిపిని తన గుప్పిట్లో పెట్టుకుని మండల అభివృద్ధికి అడ్డుపడటమే కాకుండా దళితుల పట్ల వివక్ష పాటిస్తున్నారని ఆరోపించారు. అతనిని అరెస్టు చేసి ఎస్‌సి,ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రొద్దుటూరు కోర్టుకు బండ్ల గణేష్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చెక్కు బౌన్స్ కేసు నిమిత్తం నిర్మాత, నటులు బండ్ల గణేష్ బుధవారం కడప జిల్లా ప్రొద్దుటూరు కోర్టుకు హాజరయ్యారు. గతంలో ప్రొద్దుటూరుకు చెందిన 14 మంది సినీ ఫైనాన్షియర్స్ వద్ద నుంచి దాదాపు రూ.10 కోట్ల డబ్బు తీసుకుని తిరిగి చెల్లించకపోవడంతో సదరు వ్యాపారులు బండ్ల గణేష్‌పై చెక్ బౌన్స్ కేసు వేశారు. గతంలో కూడా పలుమార్లు చెక్‌బౌన్స్ కేసులో ఆయన కోర్టుకు హాజరయ్యారు.

రాజకీయ లబ్ధి కోసమే అప్పర్‌భద్రకు నిధులు : రామకృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కర్ణాటక రాష్ట్రంలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. బుధవారం నంద్యాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలవరానికి నిధులు కేటాయించకుండా అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5300 కోట్లు కేటాయించడం రాయలసీమ భవిష్యత్తును కాలరాయడమేనని అన్నారు. రాష్ట్రాభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల గురించి సిఎం పట్టించుకోవడం లేదని తెలిపారు. అందుకే తాము రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్నారు. పరిశీలించిన ప్రాజెక్టుల సమస్యలపై నివేదిక తయారుచేసి రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ఇరిగేషన్ నిపుణులను ఆహ్వానించి సమైక్య ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. బిబిసి ఆఫీసుపై దాడి చేయించడంతో ప్రధాని నిజస్వరూపం అందరికీ తెలిసిపోయిందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కొల్లు నాగేశ్వరరావు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

జక్కా పార్వతమ్మ కన్నుమూత

- సిపిఎం ఘన నివాళి

పార్వతమ్మ పార్ధీదదేహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేత పి మధు, మూలం రమేష్, తదితరులు (ఇన్‌సెట్‌లో పార్వతమ్మ (ఫైల్))

ప్రజాశక్తి - నెల్లూరు

సిపిఎం మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మ (88) మంగళవారం రాత్రి కన్నుమూశారు. వయోభారంతో బాధపడుతున్న ఆమె నెల్లూరు లోని ఎసినగర్‌లో ఉన్న కుమార్తె శారదమ్మ నివాసంలో కన్నుమూశారు. పార్థీవదేహాన్నిపార్టీ శ్రేణుల సందర్శనార్థం బుధవారం ఉదయం బాలాజీనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయానికి తరలించారు. సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి. మధు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, పలువురు మహిళా నేతలు పార్థీవదేహానికి సిపిఎం జెండా కప్పి నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి సాగిన అంతిమయాత్రలో పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు. బోడిగాడితోటలోని శ్మశాన వాటికలో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో జక్కా పార్వతమ్మ సేవలు మరువలేనివన్నారు. వారిసేవలకు సిపిఎం రుణపడి ఉంటుందన్నారు. తామందరం రహస్య జీవితం గడుపుతున్న సమయంలో ఆమె తన అభరణాలను అమ్మి భోజన ఏర్పాట్లను చేసిందని గుర్తు చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్ మాట్లాడుతూ.. పీడిత ప్రజల కోసం జక్కా వెంకన్న ఏవిధంగా పనిచేశారో వాటిన్నింటిల్లో పార్వతమ్మ పాత్ర ఉందన్నారు. జక్కా పార్వతమ్మ అల్లుడు డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అత్తా మామలిద్దరూ గొప్ప మానవతావాదులని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో జిల్లాలోని సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం పొలిట్‌బ్యూరో సంతాపం

జక్కా పార్వతమ్మ మరణ వార్త తెలుసుకున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. పార్వతమ్మ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు విచారం వ్యక్తం చేశారు. పార్వతమ్మ పార్థీవ దేహాన్ని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు.

చేతులెత్తేస్తున్న 'పవర్ ఫైనాన్స్'

- వారంలో ఇస్తామంటే డిపాజిట్ చేసిన జెన్‌కో

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

తీసుకున్న డిపాజిట్లను తిరిగి చెల్లించడంలో ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ విఫలమవుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అలాగే తప్పనిసరి పరిస్థితుల్లో అప్పు ఇచ్చినందుకు, ఆ నిధులు సజావుగా తిరిగి రాక ఇంధనశాఖ అల్లాడిపోతోంది. చివరకు వడ్డీ కూడా రాకపోవడంతో జెన్‌కో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారంలో తిరిగిస్తామంటూ తీసుకున్న రూ.వంద కోట్లు, జెన్‌కో గ్రాట్యుటీ ట్రస్ట్ నుంచి తీసుకున్న రూ.723 కోట్లు మొత్తం ఇంకా రావడం లేదని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే పలు దఫాలుగా లేఖలు రాసినట్లు ఒక సీనియర్ అధికారి చెప్పారు. గతేడాది నవంబరులో ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు జెన్‌కో రూ.వంద కోట్లను డిపాజిట్‌గా ఇచ్చింది. ఈ నిధులను పిడి ఖాతాలోకి కూడా జమ చేశారు. ఈ మొత్తాన్ని వారం రోజుల్లో ఇస్తామని పిఎఫ్‌సి ముందుగా స్పష్టం చేసింది. అయితే ఇప్పటివరకు ఆ నిధులు ఇవ్వలేదని జెన్‌కో అధికారులు చెబుతున్నారు. ఈ నిధులు వస్తే ఎన్‌టిటిపిసి స్టేజ్-5 పనులకు ఖర్చు చేయాల్సి ఉంటుందని వారంటున్నారు. ఈ మొత్తంపై ఇప్పటివరకు దాదాపు రూ.2 కోట్లు వడ్డీ కూడా రావాల్సి ఉందని చెబుతున్నారు. వడ్డీల భారం పెరిగినా కూడా తారిఫ్‌లో మార్పులు చేసేందుకు విద్యుత్ నియంత్రణ మండలి అంగీకరించడం లేదని జెన్‌కో అధికారులు వాపోతున్నారు.

రాష్ట్ర విభజన జరగడానికి ముందు 2012లోనే రూ.1,787 కోట్ల బాండ్లను 9.57 శాతం వడ్డీతో ఎపిపిఎఫ్‌సి విడుదల చేసింది. ఈ నిధులు పింఛను, గ్రాట్యుటీ ట్రస్టుకు సంబంధించినవి. విభజన అనంతరం ఈ మొత్తంలో రూ.723 కోట్లు రాష్ట్ర వాటాగా మిగిలిపోయాయి. దీనిపై వడ్డీని ఖచ్చితంగా పిఎఫ్‌సి చెల్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే గతేడాది సెప్టెంబరు నుంచి వడ్డీగా రావాల్సిన రూ.52 కోట్లు ఇంకా రాలేదని, తెలంగాణ వాటాగా ఉన్న రూ.1,064 కోట్లలో కూడా బకాయిలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. ఈ బకాయిల వల్ల సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, ఇతర ఉద్యోగ విరమణ అనంతర ప్రయోజనాల చెల్లింపులకు ఇబ్బందులు కలుగుతున్నట్లు జెన్‌కో అధికారులు చెబుతున్నారు.

శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సుల మేరకే వికేంద్రీకరణ

- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సుల ప్రకారమే మూడు రాజధానులను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. డిఆర్‌సి సమావేశానికి హాజరయ్యేందుకు బుధవారం గుంటూరుకు వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి కేంద్రీకరణను ఎవరూ కోరుకోవట్లేదని, వికేంద్రీకరణనే కోరుకుంటున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు మొత్తం హైదరాబాద్‌లోనే పెట్టడం వల్ల రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఒకే ప్రాంతంలో అభివృద్ధి కేంద్రీకృతం కాకుడదని శివరామకృష్ణ కమిటీ తెలిపిందని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కేంద్రం నియమించిన కమిటీ సిఫార్సుల ప్రకారమే మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందే మోడల్‌ను అమలు చేస్తామని, దీనికి ప్రజలంతా ఆమోదం తెలియజేస్తారని ప్రభుత్వం విశ్వసిస్తుందని అన్నారు. రాష్ట్రంలో చేపట్టిన భూరీసర్వే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఉన్నారు.

డేటా సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అంబటి, పక్కన కలెక్టర్, మేయర్

భూగర్భ జలాల లభ్యత, నాణ్యతల కోసమే డేటా సెంటర్లు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాల లభ్యత, నాణ్యతను పరిశీలించి రైతులకు వివరించడం ద్వారా అనువైన పంటలను సాగుచేసేందుకు డేటా సెంటర్లు పూర్తి స్థాయిలో దోహదపడతాయని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. విజయవాడ పేజ్జోని పేట సికెరావు రోడ్డులో రూ.2.10 కోట్లతో నిర్మించిన భూగర్భ జల గణన శాఖ జిల్లా డేటా సెంటర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టు, కేంద్ర జల శక్తి శాఖ సహకారంతో డేటా సెంటర్లు, సాంకేతిక పరికరాల ఏర్పాటుకు రూ.69.84 కోట్లను కేటాయించామన్నారు. ఇందులో రూ.16.50 కోట్లతో విజయవాడ, ఏలూరు, చిత్తూరు జిల్లాల డేటా కేంద్రాలతో పాటు విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏలూరు, విజయవాడలో ఏర్పాటు చేశామని తెలిపారు. డేటా సెంటర్ల ద్వారా రాష్ట్రంలోని ప్రతి మండలంలో భూగర్భ మట్టిని సేకరించి, విశ్లేషణ చేసి నివేదికను ముఖ్యమంత్రి డాష్ బోర్డుకు రాష్ట్ర, జిల్లా పరిపాలన యంత్రాంగానికి అనుసంధానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వలస కూలీపై అత్యాచారయత్నం

- కుటుంబ సభ్యులపై దాడి

ప్రజాశక్తి-పిఠాపురం (కాకినాడ జిల్లా)

పొట్టకూటి కోసం వలస వచ్చిన కూలీపై ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో ఆమె కుటుంబ సభ్యులపై దాడి చేశాడు. బాధితులు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఈ విషయం బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చందనాడకు చెందిన ఓ మహిళ తన భర్త, కుటుంబ సభ్యులతో కలిసి కాకినాడ జిల్లా పిఠాపురం మండలం నవఖండ్రవాడలోని జి.పాపారావుకు చెందిన ఇటుక బట్టీలో పని చేసేందుకు గత ఏడాది డిసెంబర్ నెలలో వచ్చారు. ఇదే బట్టిలో పనిచేయడానికి వచ్చిన పిఠాపురం మండలం కాశీవారిపాకలకు చెందిన పి.శ్రీను సదరు మహిళను లైంగికంగా వేధించేవాడు. ఈ నెల 6న ఆ మహిళ ఒంటరిగా ఉన్న సమయంలో శ్రీను ఇంట్లోకి చొరబడి అత్యాచారం చేయబోయాడు. ఆమె కేకలకు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ఈ విషయాన్ని బాధిత మహిళ తన భర్తతో కలిసి ఇటుక బట్టీ యజమాని పాపారావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ నెల 8న పి.శ్రీను, పి.కృష్ణ, పి.బలరామ్ మరికొంతమంది వచ్చి బాధితురాలి కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి, దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. వలస వచ్చిన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడి వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కురాకుల సింహాచలం డిమాండ్ చేశారు.

దళితుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

- టిడిపి అధికారంలోకి రాగానే మెరుగైన టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణం
- యువగళం పాదయాత్రలో లోకేష్

ఆర్‌టిసి బస్సులోని ప్రయాణికులతో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి- పిచ్చాటూరు (చిత్తూరు జిల్లా)

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళితుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 20వ రోజుకు చేరుకుంది. చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలంలోని కీళ్లపూడి గ్రామం నుంచి బుధవారం ఉదయం 8 గంటలకు పాదయాత్రను ప్రారంభించారు. వెంకటరెడ్డి కండ్రిగ, సదాశివపురం, తులసికృష్ణాపురం, ఆరాయి మీదగా కెవిబిపురం మండలం రాయిపేడు వరకు సాగింది. లోకేష్ వెంట పాదయాత్రలో ఎమ్మెల్సీ కాల్వ శ్రీనివాసులు, మాజీ మంత్రులు అమరనాథ్ రెడ్డి, పంపాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు ఇన్‌ఛార్జి హెలెన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కీళ్లపూడిలో ఎస్‌సి యువతతో లోకేష్ మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్మోహన్‌రెడ్డి మరోసారి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కర్నూలు, అమరావతి ప్రజలను మోసం చేసినట్టే, విశాఖ ప్రజలను కూడా మోసం చేస్తారని విమర్శించారు. దళితులకు ఇంటిపట్టాలు ఇస్తున్నట్టు చెప్పి తమిళనాడు వారికి ఇస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన టెక్నాలజీతో ఇళ్లుకట్టిస్తుందని హామీ ఇచ్చారు. వెంకటరెడ్డి కండ్రిగలో మహిళలతో మాట్లాడుతూ.. తనకు చీర, గాజులు పంపుతానని ప్రకటించిన రోజాకు తెలుగు మహిళలు సారె పెట్టేందుకు వెళ్తే వారిని అరెస్టు చేయించిందని మండిపడ్డారు. మహిళలను అత్యంత దారుణంగా కొట్టించి, అరెస్టు చేయించిన రోజా మహిళల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.

పిచ్చాటూరులో లోకేష్ ఆర్‌టిసి బస్సు ఎక్కారు. ప్రయాణికులను ఆప్యాయంగా పలకరించారు. టిడిపి ప్రభుత్వంలో ఆర్‌టిసి ఛార్జీలు.. వైసిపి పాలనలో ఆర్‌టిసి ఛార్జీల మధ్య వ్యత్యాసాన్ని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం ఆర్‌టిసి ఛార్జీలను మూడుసార్లు పెంచిందని మండిపడ్డారు. పెంచిన ఆర్‌టిసి ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తే కార్మికుల జీవితాలు మారిపోతాయి అన్నారని... విలీనం చేసి గాలికి వదిలేశారని విమర్శించారు.

తులసికృష్ణాపురంలో మత్స్యకారులతో మాట్లాడుతూ.. జిల్లాలో అరణియార్ ప్రాజెక్టు ఎంతోమందికి జీవనాధారమని అన్నారు. అలాంటి ప్రాజెక్టుకు జైకా నిధులు రూ.34 కోట్లు మంజూరైతే ఇంత వరకు 20 శాతం పనులు కూడా చేయలేదని విమర్శించారు. అనంతరం పొలాల్లో పనిచేస్తున్న మహిళా కూలీలను ఆత్మీయంగా పలకరిస్తూ ముచ్చటించారు. లోకేష్ పాదయాత్ర రాయిపేడు గ్రామానికి చేరుకుంది. రాత్రికి ఆయన అక్కడి విడిది కేంద్రంలో బసచేశారు.

హనుమంతవాకలో ధర్నా చేస్తున్న టోల్‌ప్లాజా కార్మికులు

చిలకపాలెం టోల్‌ప్లాజా కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఆరిలోవ, విశాఖ

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చిలకపాలెం టోల్ ప్లాజా ఎత్తివేయడంతో రోడ్డునపడ్డ తమకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ విశాఖ హనుమంతవాకలోని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యాన టోల్‌ప్లాజా కార్మికులు బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ.. చిలకపాలెం టోల్‌ప్లాజాను 2022 డిసెంబర్ 7న ఎత్తివేయడంతో 15 ఏళ్లుగా పనిచేస్తున్న 106 మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఆదుకోవాలని కోరుతూ అధికారులు, స్పీకర్, రెవెన్యూ మంత్రి, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించినా నేటికీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు మడపాము, నాతవలస టోల్ ప్లాజాల్లో సర్దుబాటు చేయాలని, గ్రాడ్యూటీ, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ధర్నా అనంతరం నేషనల్ హైవే పిడి శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు, చిలకపాలెం టోల్ ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి.వి.నర్సింహులు, వి.వెంకటరమణ, ఎవిఆర్.మూర్తి, టి.అప్పారావు, పి.రాము, బి.రాజేశ్వరరావు, మురళీ, శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ హైవే పిడి కార్యాలయం వద్దకు సిఐటియు ఆరిలోవ జోన్ కమిటీ ఆధ్వర్యాన పలువురు నాయకులు వెళ్లారు. దీంతో పోలీసులు సిఐటియు ఆరిలోవ జోన్ ఉపాధ్యక్షులు వి.నరేంద్రకుమార్‌ను ముందస్తు అరెస్టు చేశారు. స్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం వారిని విడుదల చేశారు.

స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు సమాయత్తం

- నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. మంగళగిరి పార్టీ కార్యాలయం నుంచి పిఎసి సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 107 ఎంపిటిసి సభ్యులు, ఆరుగురు జడ్‌పిటిసి, 62 సర్పంచ్, 915 వార్డులకు ఉప ఎన్నికలు రాబోతున్నాయన్నారు.

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పోటీకి నిలపడంతోపాటు చిత్తశుద్ధితో పోరాడాలన్నారు. ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులుగా మహిళలు, యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఆదేశించారన్నారు. ఉప ఎన్నికలకు సంబంధించిన సలహాలు, సూచనలు, న్యాయపరమైన సహాయసహకారాలు పార్టీ కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు అందిస్తుందన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో పార్టీ కోశాధికారి ఎవి రత్నం, పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ సాంబశివ ప్రతాప్ పాల్గొన్నారు.

రుణాలపై వడ్డీ రేట్లు పెంపు

- ఎఫ్‌డిలపైనా సవరింపు
- ఎస్‌బిఐ వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రుణాలపై వడ్డీ రేట్లను పెంచింది. అదే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను సవరించుతూ నిర్ణయం తీసుకుంది. గతవారం ఆర్‌బిఐ రెపోరేటును మరో 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎస్‌బిఐ జారీ చేసిన రుణాలపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు (0.10%) పెంచింది. ఈ రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని ఎస్‌బిఐ బుధవారం వెల్లడించింది. దీంతో మూడు నెలల గడువు గల రుణాలపై ఎంసిఎల్‌ఆర్ 8 నుంచి 8.10 శాతానికి పెరిగింది. ఆరు నెలలు, ఏడాది గడువు గల రుణాలపై ఎంసిఎల్‌ఆర్ 8.40, నుంచి 8.50 శాతానికి చేర్చింది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈ రేట్లు అమల్లో ఉంటాయి. సిబిల్ స్కోర్ ఆధారంగా ఆయా వ్యక్తులకు బ్యాంకులు వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. సిబిల్ స్కోర్ 800 పాయింట్లు అంతకంటే ఎక్కువగా ఉంటే గృహ రుణాలపై కనీస వడ్డీరేటు 9.15 శాతం అమలు అవుతుంది. రిస్కు పెరిగినా కొద్ది వడ్డీ రేట్లు పెరుగుతాయి. సిబిల్ స్కోర్ 750 -799 మధ్య ఉంటే వడ్డీరేటు 9.25 శాతం, సిబిల్ స్కోర్ 700-749 మధ్య ఉంటే వడ్డీరేటు 9.35 శాతం, 650-699 మధ్య ఉంటే వడ్డీరేట్లు 9.45 శాతంగా నిర్ణయిస్తుంది. మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఆఫర్లలో వడ్డీ రేట్లలో తగ్గుదల ఉంటుంది.

ఫిక్సుడ్ డిపాజిట్ల(ఎఫ్‌డి)ను ఆకర్షించడానికి కూడా ఎస్‌బిఐ వడ్డీ రేట్లను పెంచింది. రూ.2 కోట్ల లోపు ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. బ్యాంకు 400 రోజుల నిర్దిష్ట కాలవ్యవధి ఎఫ్‌డి పథకంపై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ అందించనున్నట్లు వెల్లడించింది. ఈ పథకం 2023 మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల కాలవ్యవధి గల ఎఫ్‌డిలపై 3 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీని అందిస్తోన్నట్లు ఎస్‌బిఐ పేర్కొంది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.5 శాతం వడ్డీ రేటును అందించాలని నిర్ణయించింది.

ఎగుమతులు డీలా

- ఎగిసిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులకు విదేశాల్లో గిరాకీ తగ్గిపోతోంది. మరోవైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్‌లోనూ స్తబ్ధత నేపథ్యంలో ప్రస్తుత ఏడాది జనవరిలో దేశ ఎగుమతులు 6.58 శాతం పతనమై 32.91 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దిగుమతులు 3.63 శాతం తగ్గి 50.66 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దీంతో దేశ వాణిజ్య లోటు 17.75 బిలియన్ డాలర్లకు ఎగిసి.. 12 మాసాల గరిష్ఠ స్థాయికి చేరింది. 2022 జనవరిలో వాణిజ్య లోటు 17.42 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఏప్రిల్ నుంచి జనవరి కాలంలో భారత సరుకు ఎగుమతులు 8.51 శాతం పెరిగి 369.25 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు ఏకంగా 21.89 శాతం ఎగిసి 602.20 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో గడిచిన పది మాసాల్లో దేశ వాణిజ్య లోటు 233 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. 2022 డిసెంబర్‌లో ఎగుమతులు 12.2 శాతం తగ్గి 34.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

గడిచిన పది మాసాల్లో ముఖ్యంగా ఇంజనీరింగ్, ముడి ఇనుప ఖనిజం, ప్లాస్టిక్, లినోలియమ్, రత్నాలు, అభరణాల ఎగుమతుల్లో ప్రతికూల వృద్ధి చోటు చేసుకుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. గడిచిన ఏప్రిల్- జనవరి కాలంలో బంగారం దిగుమతులు 11.26 శాతం తగ్గి 29 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో పసిడి దిగుమతులు 40.35 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

రెండేళ్లలో బిఎస్‌ఎన్‌ఎల్, ఎంటిఎన్‌ఎల్ విలీనం

న్యూఢిల్లీ : వచ్చే ఏడాది ముగింపు నాటికి ప్రభుత్వ రంగ టెలికం కంపెనీలు బిఎస్‌ఎన్‌ఎల్, ఎంటిఎన్‌ఎల్‌ల విలీన ప్రక్రియ పూర్తి కావొచ్చని టెలికం శాఖ తెలిపింది. ఇందుకోసం న్యాయ సమస్యలను ఎదుర్కోవడానికి కన్సల్టింగ్ సంస్థ అడ్వైజర్‌ను నియమించుకోనున్నట్లు తెలిపింది. ఈ విలీన ప్రక్రియ ముందుకు సాగడానికి ఎంటిఎన్‌ఎల్‌ను డిలిస్టింగ్‌ను చేయనున్నట్లు పేర్కొంది. ఈ రెండు సంస్థలను విలీనం చేయడానికి దశాబ్ద కాలం నుంచి టెలికం శాఖ ప్రయత్నిస్తోంది. ఎంటిఎన్‌ఎల్ ప్రస్తుతం ఢిల్లీ, ముంబయిలో మొబైల్ నెట్‌వర్క్ సేవలనందిస్తుంది.

మేక్ మై ట్రిప్ 300 పైగా ప్యాకేజీలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ మేక్ మై ట్రిప్ పెళ్లైన దంపతుల కోసం 300 పైగా కస్టమైజ్డ్ హనీమూన్ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 26 గమ్యస్థానాలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో విభిన్నరకాల బడ్జెట్ ప్యాకేజీలున్నాయని పేర్కొంది. దేశీయంగా రూ.24,999 నుంచి, అంతర్జాతీయంగా రూ.44,999 నుంచి ప్యాకేజీలు ప్రారంభమవుతాయని పేర్కొంది.

పెరిగిన ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ అమ్మకాలు

ICE MAKE
Trusted Cooling Partner

హైదరాబాద్ : ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ 2022 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 248.87 శాతం వృద్ధితో రూ.4.43 కోట్ల లాభాలు సాధించినట్లు తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 1.27 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.48.86 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. క్రితం త్రైమాసికంలో 36.48 శాతం పెరిగి రూ.66.68 కోట్లకు చేరాయి.

పిట్టీ ఇంజనీరింగ్ లాభాల్లో వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో పిట్టీ ఇంజనీరింగ్ నికర లాభాలు 5 శాతం పెరిగి రూ.12.13 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.11.60 కోట్ల లాభాలు నమోదు చేసినట్లు ఆ కంపెనీ పేర్కొంది. ఇదే సమయంలో రూ.265 కోట్లుగా ఉన్న రెవన్యూ.. క్రితం క్యూ3లో 10 శాతం తగ్గి రూ.239 కోట్లుగా చోటు చేసుకుంది. కాగా ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.1.50 డివిడెండ్‌ను ప్రతిపాదిస్తూ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు.

సంపాదకీయం

గొంతు నొక్కుతున్నారు!

ప్రఖ్యాత మీడియా సంస్థ బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) కార్యాలయాలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు జరుపుతున్న దాడులు మీడియా గొంతు నొక్కే యత్నమే! ఢిల్లీ, ముంబాయిల్లోని ఆ సంస్థ కార్యాలయాలపై మంగళవారం ప్రారంభమైన దాడులు, బుధవారం కూడా కొనసాగుతున్నాయి. తాము చేస్తున్నది దాడులు కాదని, సర్వేలు మాత్రమే అని ఐటి అధికారులు చెబుతున్నప్పటికీ అసలు సత్యమేమిటో దేశ ప్రజలందరికి తెలుసు! పేరేదైనా భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా తమ దారికి తెచ్చుకోవడమన్నది కేంద్ర ప్రభుత్వ వ్యూహం. నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర బిజెపి సర్కారు తీరు తెన్నుల గురించి తెలిసిన వారికి ఈ దాడులు ఆశ్చర్యమేమి కలిగించవు. గతంలోనూ తన దారికి రాని మీడియా సంస్థలపై ఇటువంటి దాడులు జరిపిన చరిత్ర మోడీ ప్రభుత్వానికి ఉంది. కాకపోతే, అవి దేశీయ సంస్థలు! ఇప్పుడు విదేశీ, అంతర్జాతీయ మీడియా సంస్థలను కూడా బెదిరించి, భయపెట్టడానికి బిజెపి ప్రభుత్వం బరితెగించింది. అయినా, తమ జర్నలిజం కొనసాగుతుందని, వీక్షకులకు నిబద్ధతతో సమాచారాన్ని అందించడానికి తాము దృఢనిశ్చయంతో ఉన్నామని బిబిసి ప్రకటించడం ఆహ్వానించదగిన పరిణామం.

2002లో దేశవ్యాప్తంగా సంచలనం రేపి, ప్రపంచ దృష్టిని ఆకర్షించిన గుజరాత్ అల్లర్లలో నాటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ పాత్ర, ముస్లింలతో ఆయన సంబంధాలపై రూపొందించిన డాక్యుమెంటరీని బిబిసి ప్రచారం చేసిన కొన్ని వారాల్లోనే ఈ దాడులు జరుగుతుండటం గమనార్హం. నిజానికి ఈ డాక్యుమెంటరీ 2002 దాడుల గురించి మాత్రమే కాదు, అప్పటి నుండి 2023 వరకు సాగిన దేశ గమనం గురించి! 2014 నుండి దేశంలో చోటుచేసుకున్న వివిధ పరిణామాలు, ఆ సంఘటనలకు దారి తీసిన కారణాలు, కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరు తదితర అంశాలకు కూడా ఈ డాక్యుమెంటరీలో ప్రాధాన్యత లభించింది. గతం నుండి వర్తమానం వరకు సాగుతున్న ప్రయాణాన్ని నరేంద్రమోడీ ప్రభావితం చేసిన తీరు, దానివెనుక ఉన్న సైద్ధాంతిక భావజాలాన్ని చర్చించిన ఈ డాక్యుమెంటరీ బ్రిటన్‌లో మాత్రమే ప్రసారమైంది. మన దేశంలో సోషల్ మీడియాలో మాత్రమే అందుబాటులోకి రాగా దానిని కూడా నిషేధించిన ఘనత మోడీ సర్కారుది! ఈ నేపథ్యంలోనే లాభాల లెక్కలు సరిగా చూపకుండానే, నిధులను బదిలీ చేస్తున్నారంటూ ఆదాయ పన్ను విభాగం రంగంలోకి దిగింది. ఇది కక్ష సాధింపు కాక మరేమిటి? ఐటి అధికారులు చెబుతున్న విషయాలు నిజమని భావించినా, అవి ఇప్పుడే కనిపించాయా? మరి, అదానీపై వస్తున్న ఆరోపణలు, ఆయన అక్రమాల కారణంగా నష్టపోయిన దేశ సంపద సంగతేంటి? ఐటి, ఇడిలు స్పందించవా? ప్రధాని సన్నిహితులకైతే చట్టం చుట్టంగా మారిపోతుందా?

మోడీ వ్యతిరేక కథనాలు ప్రచురణ, ప్రసారం చేసినందుకు ది హిందూ, ది వైర్, ఎన్‌డిటివి, న్యూస్‌క్లిక్, దైనిక్ జాగరణ్ వంటి మీడియా సంస్థలు గతంలో దర్యాప్తు సంస్థల దాడులకు గురయ్యాయి. సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మైనార్టీలకు అండగా నిలిచే గ్రీన్‌పీస్ ఇండియా, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ (ఇండియా), ఆక్స్‌ఫామ్ (ఇండియా) వంటి అంతర్జాతీయ సంస్థలను కూడా మోడీ ప్రభుత్వం వదలలేదు. మరికొన్ని స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి నిధులు వచ్చే మూలాలను తుంచి వేసింది. ఇప్పుడు విదేశీ మీడియా వంతు వచ్చింది. ఒకవైపు ఈ ఏడాది జి-20 గ్రూపునకు మన దేశం నాయకత్వం వహిస్తోంది. ఆ సమావేశాల సన్నాహ చర్యల్లో భాగంగా వివిధ దేశాల ప్రతినిధులు దేశం నలుమూలల పర్యటిస్తున్నారు. ఇటువంటి సమయంలోనూ ఒక మీడియా సంస్థ మీద, అందులోనూ బిబిసి వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ మీడియా సంస్థపైన కక్ష సాధింపు చర్యలకు పూనుకుందంటే బిజెపి ప్రభుత్వ బరితెగింపును అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలు పత్రికాస్వేచ్ఛలో భారత ర్యాంకింగ్‌ను గణనీయంగా తగ్గిస్తున్నాయి. తాజా పరిణామాలతో దేశ ప్రతిష్ట మరింత మరింతగా మసకబారే అవకాశం ఉంది. మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా లక్షిత దాడులను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య, అభ్యుదయ వాదులందరి మీదా ఉంది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడి భావి తరాలకి పదిలంగా అందించడం కోసం విశాల ప్రజానీకం ఐక్యంగా కదలడమే మార్గం. పత్రికాస్వేచ్ఛను కాపాడుకోవడం ఎంతో అవసరం.

మహనీయుల మాట



అఖండ ప్రజ్ఞత్వం అంటే...
ఒక్క శాతం ప్రోత్సాహం,
99 శాతం
చెమటోడ్చి సాధించడం.
- థామస్ అల్వా ఎడిసన్,
ప్రసిద్ధ అమెరికన్ శాస్త్రవేత్త.

Thomas A Edison

వియత్నాంలో అమెరికా కూటమి రక్తచరిత్ర!

అంతర్జాతీయం

వియత్నాం! స్వాతంత్ర్యం కోసం, మూడు సామ్రాజ్యవాద దేశాల కబంధహస్తాల నుంచి విముక్తి కోసం, మూడున్నర దశాబ్దాల పాటు అపార రక్తం ధారపోసి, త్యాగాలు చేసిన ఒక చిన్న దేశం. ఇలాంటిది ప్రపంచంలో మరొకటి లేదు. ఖండాలన్నింటినీ తన చెప్పుచేతల్లో ఉంచుకొనేంత బలం కలిగిన అమెరికా సేనలను ప్రాణాలు దక్కితే చాలు బతుకుజీవుడా అంటూ పారిపోయేట్లు చేసి ప్రజాశక్తితో ఎంత పెద్ద మిలిటరీనైనా మట్టికరిపించవచ్చు అని నిరూపించిన దేశం కూడా అదే!! అలాంటి వీర గడ్డకు చెందిన గుయన్ థీ థాన్ (62) వేసిన కేసును తొలిసారిగా విచారించిన దక్షిణ కొరియా కోర్టు వియత్నాంలో మారణకాండకు దక్షిణ కొరియా మిలిటరీ కారణమని ఫిబ్రవరి మొదటి వారంలో సంచలనాత్మక తీర్పునిచ్చింది. ఫ్రెంచి వలసగా ఉన్న వియత్నాంను రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఆక్రమించింది. అది పతనమైన తరువాత తిరిగి ఫ్రాన్స్ ఆక్రమణ లోకి వెళ్లింది. దాన్ని ఓడించిన తరువాత అమెరికా రంగంలోకి దిగి ఉత్తర వియత్నాం లోని సోషలిస్టు సమాజాన్ని, కమ్యూనిస్టులను, దక్షిణ వియత్నాంలోని జాతీయవాదులు, కమ్యూనిస్టులను అణచేందుకు చూసింది. దానికి మద్దతుగా తైవాన్‌లో తిష్టవేసిన చాంగ్‌కై షేక్ మిలిటరీ, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, లావోస్, కంపూచియా, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్, దక్షిణ వియత్నాం మిలిటరీలు వచ్చాయి. ఉత్తర, దక్షిణ వియత్నాంలలోని కమ్యూనిస్టులకు మద్దతుగా చైనా, సోవియట్ యూనియన్, ఉత్తర కొరియా, లావోస్, కంపూచియాల్లోని కమ్యూనిస్టు గెరిల్లాలు బాసటగా నిలిచారు.

ఎం. కోటేశ్వరరావు

వియత్నాంలో అమెరికా కూటమి జరిపిన మారణకాండకు గురికాని గ్రామం, పట్టణం లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతి చెట్టూ, పుట్ట, రాయి, రప్ప దేన్ని కదిలించినా దుర్మార్గాలు-వాటికి ప్రతిగా పోరులో ప్రాణాలర్పించిన వారి కథలు, గాథలు వినిపిస్తాయి. అతివల కన్నీటి ఉదంతాలు కోకొల్లలు. అలాంటి మారణకాండలో ఏడు సంవత్సరాల ప్రాయంలో గాయపడి కోలుకున్న గుయన్ థీ థాన్ అనే 62 ఏళ్ల మహిళ 2020లో వేసిన కేసులో దక్షిణ కొరియా రాజధాని సియోల్ లోని ఒక కోర్టు తీర్పునిచ్చింది. దక్షిణ కొరియా మిలిటరీ జరిపిన దారుణంలోనే ఆమె గాయపడిందని చెప్పటమే గాక, కేసులో ప్రభుత్వం చేసిన వాదనలన్నింటినీ తోసిపుచ్చి ఆమెకు మూడు కోట్ల వన్‌లు (24 వేల డాలర్లు) నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించింది. దీని మీద ప్రభుత్వ అప్పీలు చేస్తుందా? మరొకటి చేస్తుందా అన్నది వెంటనే వెల్లడి కాలేదు. ఫాంగ్ హట్ సమీపంలోని ఫాంగ్ నీ అనే వియత్నాం గ్రామంలో 1968 ఏప్రిల్ 12న దక్షిణ కొరియా మిలిటరీ మూకలు నిరాయుధులైన పౌరులపై అకారణంగా జరిపిన కాల్పుల్లో 70 మంది మరణించగా 20 మంది గాయపడ్డారు. వారిలో గుయన్ థీ థాన్ ఒకరు. ఆ ఉదంతంలో ఆమె తల్లి, సోదరుడితో సహా కుటుంబంలోని ఐదుగురు మరణించారు. ఈ ఘటన గురించి అమెరికా మిలిటరీ రికార్డులలో నమోదు చేశారు. ఒక దక్షిణ కొరియా మిలిటరీ జవాను గెరిల్లాల కాల్పుల్లో గాయపడిన తరువాత ఇది

> దాడుల్లో 30 లక్షల మంది అమెరికా సైనికులు పాల్గొన్నారు. దాడుల్లో అక్కడికక్కడే లేదా గాయాలు తగిలి చనిపోయిన వారు గానీ 58,220 మంది. వీరుగాక దక్షిణ వియత్నాం కీలుబొమ్మ మిలిటరీ రెండు నుంచి రెండున్నర లక్షల మంది. మొత్తంగా మరణించిన వారు 3,33,620 నుంచి 3,92,364 మంది ఉంటారని లెక్క. ఈ కూటమికి చెందిన పదకొండు లక్షల మంది సైనికులు గాయపడ్డారని అంచనా. కమ్యూనిస్టు వియత్నాం మిలిటరీ, గెరిల్లాలుగానీ పదకొండు లక్షల మంది ప్రాణాలర్పించారు. అమెరికా దాని తొత్తుల దాడుల్లో ఇరవై లక్షల మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అంచనా.

జరిగినట్లు పేర్కొన్నారు. అంటే గెరిల్లాలనేమీ చేయలేక సాధారణ పౌరుల మీద కక్ష తీర్చుకున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ దారుణానికి ఒడిగట్టిన తరువాత గెరిల్లాల దాడికి భయపడి సైనికులు పారిపోయినట్లు అమెరికా రికార్డుల్లో ఉంది.

దశాబ్దాల పాటు సాగిన దుర్మార్గం, దాన్ని ప్రతిఘటిస్తూ సాగిన పోరులో మరణించిన వారి కచ్చితమైన సంఖ్యలు అందుబాటులో లేవు. అనేక మందిని అంతర్ధానం చేశారు, మిలిటరీ మరణాలను దాచారు. వియత్నాం పోరును రెండు భాగాలుగా చూడవచ్చు. 1945లో జపాన్ దురాక్రమణ నుంచి తిరిగి ఫ్రాన్స్ ఆక్రమించిన తరువాత 1954 జులై 21 వరకు ఒకటి, తరువాత జరిగిన పరిణామాలను రెండో అంకంగా చెబుతున్నారు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా సమాచారం ప్రకారం 1945 నుంచి 1954 వరకు ఫ్రెంచి సామ్రాజ్యవాదులతో కమ్యూనిస్టు నేత హోచిమిన్ తదితరుల నేతృత్వంలో సాగిన పోరును చరిత్రకారులు తొలి ఇండోచైనా వార్‌గా పిలిచారు. ఈ పోరులో కమ్యూనిస్టు గెరిల్లాలు, సాధారణ పౌరులు మూడు నుంచి ఐదు లక్షల మంది వరకు ప్రాణాలర్పించారు. ఫ్రెంచి దళాలు, వారితో చేతులు కలిపిన స్థానికులు, కొద్ది మంది ఫ్రెంచి పౌరులు మొత్తం 92 నుంచి లక్షా పదివేల మంది వరకు మరణించారు. ఈ పోరు ముగింపు మరొక కొత్త పరిణామాలకు నాంది పలికింది. జెనీవాలో కుదిరిన ఒప్పందం ప్రకారం వియత్నాంను ఉత్తర-దక్షిణ భాగాలుగా విభజించారు. ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుల ఆధీనంలోకి వచ్చింది. రెండు సంవత్సరాల్లో దక్షిణ వియత్నాంలో ఎన్నికలు జరిపి రెండు ప్రాంతాల విలీనం జరపాలని దానిలో ఉంది. ఆ ఒప్పందం ప్రకారం ఎన్నికలు జరిగితే దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి అనుకూల శక్తులు ఓడిపోవటం ఖాయంగా కనిపించింది. దాంతో ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు అమెరికన్లు ఫ్రాన్స్ స్థానంలో ప్రవేశించి విలీనాన్ని అడ్డుకున్నారు. దక్షిణ వియత్నాంలోని దేశభక్తులు, కమ్యూనిస్టులు వియట్‌కాంగ్ పేరుతో ఒక దేశభక్త సంస్థను ఏర్పాటు చేసి అమెరికా, స్థానిక



మిలిటరీ నుంచి విముక్తి కోసం పోరు ప్రారంభించారు. దానికి ఉత్తర వియత్నాం పూర్తి మద్దతు ఇచ్చింది. అది 1975 ఏప్రిల్ 30 వరకు సాగింది. అమెరికా దళాలు అక్కడి నుంచి పారిపోయాయి.

దాడుల్లో 30 లక్షల మంది అమెరికా సైనికులు పాల్గొన్నారు. దాడుల్లో అక్కడికక్కడే లేదా గాయాలు తగిలి చనిపోయిన వారు గానీ 58,220 మంది. వీరుగాక దక్షిణ వియత్నాం కీలుబొమ్మ మిలిటరీ రెండు నుంచి రెండున్నర లక్షల మంది. మొత్తంగా మరణించిన వారు 3,33,620 నుంచి 3,92,364 మంది ఉంటారని లెక్క. ఈ కూటమికి చెందిన పదకొండు లక్షల మంది సైనికులు గాయపడ్డారని అంచనా. కమ్యూనిస్టు వియత్నాం మిలిటరీ, గెరిల్లాలుగానీ పదకొండు లక్షల మంది ప్రాణాలర్పించారు. అమెరికా దాని తొత్తుల దాడుల్లో ఇరవై లక్షల మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అంచనా.

దక్షిణ వియత్నాంలో అమెరికా జరుపుతున్న దాడులకు తోడుగా దక్షిణ కొరియా మూడు లక్షల 20వేల మంది సైనికులను అక్కడకు పంపింది. వారు అమెరికన్లతో కలసి లక్షల మందిని చంపారు. దాన్ని దక్షిణ కొరియా ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించలేదు. ఈ దారుణం తరువాత మై లాయి అనే చోట అమెరికా మిలిటరీ ఇలాంటి ఊచకోతకే పాల్పడి పెద్ద సంఖ్యలో చంపింది. విమానాలు, మిలిటరీ శకటాలతో అమెరికా దాడి జరపగా గెరిల్లాలు భౌగోళిక ఆనుపానులు ఎరిగి ఉన్నందున తప్పించుకొని శత్రువులను దెబ్బతీశారు. వారికి తినేందుకు తిండి కూడా లేని స్థితిలో ఆహారాన్ని కూడా పరిమితంగా తీసుకొంటూ పోరు జరిపారు. అనేక రోజులు పస్తులు కూడా ఉన్నారు. సరైన పడకలు, నిదుర లేని రోజులు అనేకం. సొరంగాలు తవ్వి రక్షణ తీసుకోవటమే గాక అమెరికా మిలటరీ మీద దాడి చేసి అడవుల్లో కనిపించకుండా తప్పించుకొన్నారు. ఇదంతా ఒక రోజు, ఒకనెల, ఏడాది కాదు పందొమ్మిది సంవత్సరాల పాటు పోరాడారు.

మై లాయి మారణకాండ అమెరికా దుష్ట చరిత్రలో చెరగని మచ్చ. ఇలాంటి అనేక దారుణాలు జరిపిన అమెరికా, ఫ్రాన్స్, అంతకు ముందు జపాన్ జరిపిన దారుణాలను ఇప్పటికీ ఆ ప్రభుత్వాలు అంగీకరించటం లేదు. మరోవైపు మానవ హక్కులు, మన్నూ మిన్నూ అంటూ ప్రపంచానికి కబుర్లు చెబుతున్నారు. మై లాయిలో మరతుపాకులతో అమెరికన్లు జనాలను ఊచకోత కోశారు. విలియం కాలే అనే లెఫ్టినెంట్ నాలుగు గంటల పాటు ఆ మారణకాండను పర్యవేక్షించాడు. వందలాది మహిళల మీద లైంగిక దాడులు జరిపి నరికి చంపటంతో పాటు రెండు వందల మంది పిల్లలతో సహా 504 మందిని చంపారు. వారందరినీ గోతుల్లో దించి ఎటూ వెళ్లకుండా మరతుపాకులతో కాల్చి చంపారు. ఈ ఉదంతాన్ని తరువాత కాలంలో అమెరికా మిలిటరీలో పాఠంగా చెప్పారంటే దుర్మార్గాలను ఎలా జరపాలో శిక్షణ ఇచ్చారన్నది స్పష్టం. వైమానిక దళ మేజర్ లాగాన్ సిషన్ పాఠాలు చెబుతూ మనం వారిని హీరోలుగా పరిగణించవచ్చుని, మై లాయిలో ఎవరైనా హీరోలు ఉంటే వారే అని చెప్పాడంటే ఎంత దుర్మార్గంగా ఉంటారో వేరే చెప్పనవసరం లేదు. ఆ మారణకాండ జరిపినప్పుడు జనం మీదకు హెలికాప్టర్‌ను తోలిన ముగ్గురు పైలట్లను మూడు దశాబ్దాల తరువాత హీరోలుగా అమెరికా సత్కరించింది. విలియం కాలే మీద తప్పనిసరై విచారణ జరిపి శిక్ష వేశారు. తరువాత దాన్ని గృహనిర్బంధంగా మార్చారు, అది కూడా మూడున్నర సంవత్సరాల తరువాత వదలివేశారు. ఇలాంటి దుర్మార్గులను వదలివేసిన కారణంగానే తరువాత 2005లో ఇరాక్ లోని హడితా అనే చోట అమెరికా ముష్కరులు మహిళలు, పిల్లలతో సహా 24మంది పౌరులను ఊచకోత కోశారు. దానికి ఒక్కడిని బాధ్యుడిగా చేసి మందలించి వదలివేశారు. ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా అమెరికన్లు ఇలాంటి దుర్మార్గానికే పాల్పడ్డారు.

వియత్నాంలో దక్షిణ కొరియా మిలిటరీ దుర్మార్గాన్ని కోర్టు నిర్ధారించిన తరువాత కొరియాను ఆక్రమించినప్పుడు జపాన్ చేసిన దుర్మార్గాలను కూడా విచారించాలని, వాటిని జపాన్ అంగీకరించాలని దక్షిణ కొరియన్లు కొందరు ప్రదర్శన జరిపి డిమాండ్ చేశారు. జపాన్ సైనికులకు కొరియా మహిళలను బానిసలుగా మార్చి రాత్రుళ్లు బలవంతంగా అప్పగించి బలిచేశారు. జపాన్ మాదిరి అక్రమాలు జరగలేదని బుకాయించకుండా మానవ హక్కుల పట్ల గౌరవం ఉన్నదిగా కొరియా నిరూపించుకోవాలని కూడా వారు కోరారు. దక్షిణ కొరియా క్రైస్తవ మతాధికారులు కూడా వియత్నాం బాధితులకు క్షమాపణలు చెప్పారు. వియత్నాంలో మారణకాండతో పాటు అమెరికా జరిపిన మరొక దుర్మార్గం ఏమంటే 'ఏజెంట్ ఆరెంజ్' పేరుతో రసాయన దాడులకు కూడా పాల్పడింది. దీని వలన భూమి, నీరు కలుషితం కావటంతో జనాలు అనేక రుగ్మతలకు గురికావటం, పంటలకు దెబ్బతగిలింది.అమెరికా జరిపిన ఈ దాడి వలన తమకు జరిగిన నష్టాన్ని పూడ్చాలంటూ కొన్ని కేసులను దాఖలు చేశారు. దీని బాధితులకు కూడా న్యాయం చేయాలి. మరి ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ గురించి కబుర్లు చెప్పే అమెరికా, ఫ్రాన్స్, జపాన్ ఇండోచైనా దేశాలు, కొరియన్లకు క్షమాపణ చెప్పటమే కాదు, నష్టపరిహారం చెల్లిస్తాయా!

/ వ్యాసకర్త సెల్: 8331013288 /

జనవాక్యం

న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి!

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం. ఇందుకు గత కొంత కాలంగా సుప్రీంకోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇందుకు వారిని అభినందించాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్ళు, నేరపరిశోధక విభాగాల్లోని ఖాళీలను కూడా భర్తీ చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్ష పడటం లేదు. దీంతో వారు మరింత రెచ్చిపోతున్నారు. న్యాయ వ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రంలో పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న పాలకులు ఎటువంటి సంకుచిత ఆలోచనలకు, అనుమానాలకు తావివ్వకుండా న్యాయ వ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పని చేయాలి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు జిల్లా.

ధాన్యం డబ్బులేవి?

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ళు దాదాపు నిలిచిపోయాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే సగం ధాన్యం ఉండిపోయింది. ధాన్యం కొనుగోళ్ళు నిలిచిపోవడంతో ఇంకా నూర్చవలసిన కుప్పలు కూడా రైతులు అలాగే ఉంచేశారు. రోజులు గడచిన కొద్దీ ధాన్యమంతా ఎలుకలపాలు అవుతోంది. మరోవైపు అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్నా డబ్బు రాని దుస్థితి నెలకొంది. తీసుకువచ్చిన రుణాలకు రోజు రోజుకు వడ్డీ భారం పెరిగిపోతున్నాయి. ఈ పాలకుల అసమర్ధ పాలనతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

- ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరు

జగనన్నకు చూపుదాం

దేవుని దయతో నాలుగేళ్లు ఇట్టే గడిచిపోయాయి. గడప గడపకు తిరుగుతూనే ఉన్నాం. స్పందన పేరుతో సమస్యలు నమోదు చేస్తూనే ఉన్నాం. ఊరూరా పది మంది వాలంటీర్లు/పది మంది సచివాలయం సిబ్బంది/ పదికి పది అన్నట్లు వైసీపీ గృహ సారథులు. అంతటితో సంతృప్తి చెందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం తీసుకున్నారు. ఈ నాలుగేళ్లలో వరుసగా ఎన్నడూ లేనంతగా వర్షాలు కురిశాయి. తుఫాన్లు సంభవించాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలియడానికి ఇంతకంటే సాక్ష్యం అవసరం లేదు. పూడికలు తేలి మురుగు నీరు రోడ్ల మీదకు చేరడం కనిపిస్తూనే ఉంది. ఖాళీ స్థలాల్లో చేరిన వర్షపు నీరు మురుగు పట్టి దుర్గంధం వెదజల్లుతూ దోమల ఉత్పత్తి కేంద్రాలుగా వృద్ధి చెందుతున్నాయి. విష జ్వరాల నమోదు, వైద్య, ఆరోగ్య శాఖల ఫిర్యాదులు చూడొచ్చు. తాగు, సాగు నీటి వనరులు అడుగంటింది లేదు. అంటే ఎంత ఎత్తున నాచు, జమ్ము, వ్యర్థాలు నిండి ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. తాగు నీటి వనరుల నిర్వహణ కరువై కుళాయిలకు చేరుతున్న ముడి నీరు నీచు వాసన వెదజల్లుతున్నాయి. ఎర్ర నల్లి, నల్ల తామర మిర్చి సాగు చేస్తున్న కౌలు రైతును అప్పుల పాలు చేస్తున్నాయి. కౌలు రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఏపీ నిలిచింది. ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల్లో మిర్చి సాగు చేసినవారే అత్యధికం. అయినా కౌలు రైతులను గుర్తించి అండగా నిలిచింది లేదు. మట్టి పని మాల పని అంటారు. రాష్ట్రం మొత్తానికి పని కల్పించిన మిర్చి దెబ్బతిని పని దినాలు, ఆదాయాలు పడిపోయాయి. ఉపాధి హామీ పథకం పని దినాలు రెండు వందలకు పెంచాలని కోరుతున్నా కనికరించలేదు. కేంద్రంపై కన్నెర్ర చేయలేదు వైసీపీ ప్రభుత్వం. ఈ నాలుగేళ్లుగా చేసిందేమీ లేదని, ప్రజల్లో అసహనం గూడు కట్టుకుందని గ్రహించిన వైసీపీ ప్రభుత్వం అవే గతులు సంగతులతో "రెడ్డొచ్చె మొదలెట్టె" అన్నట్లు జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేబూనింది.

- నలతోటి కోటేశ్వరరావు,బాపట్ల జిల్లా.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

కవిత్వం

శిథిల స్వప్నం

భద్రంగా కూడేసుకున్న
బ్రతుకు తాలూకు
కలలు ముక్కలవ్వటం
ఎవ్వరూ తీర్చలేని వెలితి
అకస్మాత్తుగా కుప్పకూలిన
అకాల మృత్యు గోడల మధ్య
దేహాలు నుజ్జయి పోవటం
అత్యంత సహజం కావచ్చు
కానీ.........
రూపాంతరం చెందని ఎన్నో స్వప్నాలు
శిథిలమవుతాయి కూడా...
ఒకానొక కాళరాత్రి విరుచుకుపడిన విధి
మహావిషాదాల్ని పరచిపోవచ్చు
కానీ........
ప్రపంచ గుమ్మాన కన్నీళ్ళతో మోకరిల్లి
చరిచిన వేదనా భరిత గుండె చప్పుళ్ళకు
ఎవ్వరూ ఆసాంతం అర్థం పట్టలేరు
బాధలు ఎప్పుడూ వందశాతం గ్రంథస్థం కావు
దశ్యాలను చూసే కళ్ళు
మనసును తొడుక్కున్నప్పుడే
స్వప్నాలు శిథిల మవ్వటం కనిపిస్తాయి
భౌతికంగానో మానసికంగానో
గాయపడ్డ ప్రాణాలు తెరిపిన పడాలంటే..
అనివార్యంగా మరుపు లేపనాలు
మళ్లీ మళ్లీ రాసుకుంటూ వుండాలి
ఎవ్వరైనా ఇప్పుడు చెయ్యాల్సింది ఒక్కటే..
హృదయ కుహరం అహరహం
కొత్తదనాలు తొడిగేట్టు
ఆనందాల్ని పోగు చేసుకోవాలి
కూలిన కునారిల్లిన
శిథిల స్వప్నాల నుంచి...

- డా.కటుకోఝ్వల రమేష్
సెల్:9949083327

సెటైర్

వార్తలందు ధరణి వర్ధిల్లు

శిష్యుడు: చూశారా చూశారా గురువు గారూ.. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన ఇప్పుడిక కేంద్రం సరాసరి బిబిసి వార్తా సంస్థపైనే ఇన్‌కంటాక్స్ దాడులు చేయిస్తున్నది. పైగా అవి దాడులు కాదు ఉత్తుత్తి సర్వేలే అని అబద్ధాలు ఆడుతున్నది. ఎంత నాటకం?

గురువు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇరకాటంలో పడి గందరగోళానికి లోనవుతున్నట్టు నీ మాటలే చెపుతున్నాయి శిష్యా. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సమర్థనీయం కాదు. ఎంతటి నేతలైనా ప్రజల మేలుకోరి తమ తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాల్సిందే.

శిష్యుడు: ఈ ఐటీ దాడులను మీరు కక్షసాధింపు చర్యలు అని ఎలా చెప్పగలుగుతున్నారు?

గురువు: ఇందులో రహస్యం ఏముంది. 2002 గుజరాత్‌లో జరిగిన నరమేధంపై ప్రధాని మోడీకి సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చాక, ఇప్పుడు ఇలా అభాండాలు... అదీ ఒక విదేశీ వార్తా సంస్థ, ఆనాటి వార్తా కథనాలను మరల తెరమీదకు తీసుకురావడం ఏమిటి?' అని బీజేపీ మండిపోతున్నది.

శిష్యుడు: పుండు మీద కారం చల్లినట్టు ఉంటుంది కదండీ.

గురువు: వేరే చెప్పాలా. 'ఇండియా: ది మోడీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా బిబిసి డాక్యుమెంటరీలు తాజాగా విడుదల చేసింది. ఆ నరమేధంలో కచ్చితంగా మోడీ పాత్ర ఉందని బిబిసి తేల్చేసింది. మోడీ గూడుపుఠాణిని, గూడుకట్టిన మత విద్వేషాన్ని నిర్ద్వంద్వంగా ఎండగట్టింది. ఇది తట్టుకోలేకనే ఇప్పుడీ దాడులు. ఇంతకు ముందు ఈ బిబిసి డాక్యుమెంటరీలను ట్విటర్ వంటి వేదికల ద్వారా ప్రచారం కావడాన్ని నిషేధించింది బీజేపీ.



అయితే ఈ సాంకేతిక యుగంలో ఇలాంటి పప్పులేవీ ఉడకవని త్వరలోనే తెలుసుకుంది. ఆ డాక్యుమెంటరీలు చూడవద్దని నిషేధింపులు, హెచ్చరికలు పెచ్చరిల్లిన కొద్దీ, వాటిని సామూహికంగా చూడటం తమ హక్కుగా భావించింది ప్రజానీకం. ముఖ్యంగా విద్యార్థిలోకం, ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, బెంగాల్ జాదవ్‌పూర్ యూనివర్సిటీ తదితర విశ్వవిద్యాలయాల్లో సామూహికంగా తిలకించి మోడీకి ప్రతిసవాలు విసిరింది.

శిష్యుడు: ఆ... ఆ... ఇంత తతంగం జరిగిందా గురువు గారూ...

గురువు: లేకపోతే ఏమిటి శిష్యా. గతంలోనే గుజరాత్ నరమేధంపై ఎన్నో నివేదికలు వచ్చాయి. నిజ నిర్ధారణలు జరిగాయి. ప్రగతిశీల మేధావి వర్గానికి ఇదంతా తెలిసిందే. అయితే ఇప్పుడు నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని అయిన మోడీని నిట్టనిలువునా బోనులో నిలబెట్టి దోషిగా చూపడమే బీజేపీకి మింగుడు పడటం లేదు. మరో ప్రక్క మోడీని ఆకాశానికి ఎత్తిన గోదీ మీడియా ప్రచారం అంతా పటాపంచలైంది.

శిష్యుడు: అదా సంగతి.

గురువు: శిష్యా! మనం ఎప్పుడూ మీడియాను రెండు విధాలుగా చూడాల్సి ఉంటుంది. ఒకటి పాలక వర్గాలకు భజన చేసే మీడియా. రెండు, ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గాన్ని ప్రశ్నించే మీడియా. అందుకే సర్వే పేరుతో జరుగుతున్న ఈ దాడుల్ని భారత ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. అధికార పార్టీ అక్రమ చర్యలను విమర్శించే మీడియాను ప్రభుత్వం వేధిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. భారత్ ప్రెస్ క్లబ్ అయితే మీడియాను బెదిరించడానికి అధికార దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. అలాగే జర్నలిస్ట్ ప్రొటెక్ట్ కమిటి, రిపోర్ట్స్ వితౌట్ బోర్డర్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం ఈ దాడుల్ని తప్పుపడుతున్నాయి.

శిష్యుడు: కోతి పుండు బ్రహ్మ రాక్షసి అయిందన్న మాట.

గురువు: అన్నమాట కాదు. ఉన్న మాటే. అంతులేని అదాని ఆర్థిక మహాకుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీచే దర్యాప్తు చేయించాలని ఒక ప్రక్క మేం డిమాండ్ చేస్తుంటే, పార్లమెంటు వెలుపల బీజేపీ ప్రభుత్వం మరోపక్క ఇలా బిబిసిపై దాడులు చేయిస్తున్నదని ప్రతిపక్షాలు విమర్శించాయి. విపక్షాలపైనా, మీడియాపైనా ఇలా కక్షపూరిత దాడులు జరిగితే ప్రజాస్వామ్యం ఎలా మనగలుగుతుందని ఆందోళన వెలిబుచ్చాయి, ప్రశ్నించాయి.

శిష్యుడు: అలానా గురువు గారు. చెప్పండి.. చెప్పండి..

గురువు: రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్టు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రధాని అదే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించడాన్ని ఇప్పుడు యావత్ ప్రపంచం స్పష్టంగా తిలకిస్తున్నది. మోడీ కళంకిత చరిత్రలో ఈ బిబిసిపై దాడి మరో నిరంకుశ పర్వం అయింది.

శిష్యుడు: ఎలా.. ఎలా... ఎలా...

గురువు: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనే బిబిసి వార్తా సంస్థ ఈ నాటిది కాదు. దాదాపు వందేళ్ల చరిత్ర దానికి ఉన్నది. విశ్వవ్యాప్తంగా విశ్వసనీయత ఉన్న వార్తా సంస్థ. ప్రపంచ మంతటా ఏభైకోట్లకు పైగా పాఠకులు, శ్రోతలు, వీక్షకులు బిబిసికి ఉన్నారు. ఏ దేశంలో లేనంతగా మన దేశంలోనే ఆరున్నర కోట్లమంది ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూ ఉన్నది. బిబిసిలో ప్రచారమైంది నిజమైన నిఖార్సైన వార్త అనే అభిప్రాయం ఎల్లెడలా ఉన్నది. అందుకే సత్య నిష్టా గరిష్టులు ఏనాటి నుండో ఒక లోకోక్తిని ఉటంకిస్తున్నారు.

శిష్యుడు: ఏమని...గురువు గారూ...ఇలా చెవిలో వేయండి?

గురువు: 'వార్తలందు ధరణి వర్థిల్లు' అని.

- కె. శాంతారావు,
సెల్ : 9959745723

పెళ్లి వేడుకలో 'పచ్చని' కానుకలు

ప్రజాశక్తి-కడియం

వివాహాది శుభకార్యాలకు వచ్చే బంధుమిత్రులకు రకరకాల గిఫ్ట్‌లు ఇవ్వడం మనకు తెలిసిందే. కొత్తగా పెళ్లయిన ఆ జంట ప్రకతి సంరక్షణపై మక్కువతో వందలాది మొక్కలను పంపిణీ చేశారు. మండలంలోని దుళ్ల గ్రామానికి చెందిన ఈడుపుగంటి భూపయ్య చౌదరి కుమార్తె శ్రీలక్ష్మి కావ్య, ధీరజ్ కష్ణ చైతన్య వివాహ వేడుకలో వచ్చిన ప్రతి ఒక్కరికీ మొక్కలను అందజేశారు. ఈ మొక్కలను తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్యాకింగ్ కూడా చేయించారు. నూతన వధూవరులను ఆశీర్వదించి ఈ మొక్కను అందుకోవడం అందరినీ ఆకట్టుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/303/2022 — ఫారమ్ నెం.VII — ది.03-02-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్ధిష్టపరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.3.21 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తము** భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు నిధులను సమకూర్చినందున, ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.3.21 సెంట్లులను ప్రజా ప్రయోజనమునకై అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపు ప్రాంతము** నిమిత్తం అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు — మండలం: దేవీపట్నం — గ్రామం: కచ్చులూరు

క్రమ సంఖ్య	సర్వే నెం./ స.డి.నెం.	వర్గీకరణము	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు	సంబంధిత ఆసామీ పేరు మరియు చిరునామా	సంబంధిత ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు/కట్టడములు వగైరా వివరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)
1	7-1A	రైతు పుంజ	1.80	1.80	నేసిక వెంకయ్య	సుంకవల్లి వెంకట్రావు (తండ్రి) జగ్గన్న	కొండ	కొండ	7/2	కొండ	--
2	10-2A	రైతు పుంజ	0.99	0.50	తీగల పెంటమ్మ	--	Sy.No. 10/1	Sy.No. 10/3	కొండ	Sy.No. 1	--
3	10-2A	రైతు పుంజ	0.91	0.91	తీగల మంగమ్మ	--	Sy.No. 0/1	Sy.No. 10/4	కొండ	Sy.No. 1	--
మొత్తం:				3.21							

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టంలోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం**

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/68/2023 — ఫారం-సి — ది.03-02-2023

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామంలోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒనప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తం** భూసేకరణ నిమిత్తం దేవీపట్నం మండలం, **దోనెలపల్లి గ్రామము** నందు ఎ.19.77 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం — గ్రామం: దోనెలపల్లి

క్రమ సంఖ్య	సర్వే నెం. సబ్ డివిజన్ నెం.	పూర్తి విస్తీర్ణం ఎకరాలు	భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	భూ స్వభావం	యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు	దిక్కులు వివరములు ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	భూమిపై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	2/1	7.99	7.99	పుంజ	కోసు వరలక్ష్మి (కన్నయ్య దొర)	సర్వే నెం. 1	సర్వే నెం. 1	సర్వే నెం. 2/2	రంప చోడవరం	---
2	2/2	7.78	7.78	పుంజ	కోసు వరలక్ష్మి (కన్నయ్య దొర)	సర్వే నెం. 2/1	సర్వే నెం. 1	సర్వే నెం. 3, 4	రంప చోడవరం	---
3	3/1	4.00	4.00	పుంజ	కోసు వరలక్ష్మి (కన్నయ్య దొర)	సర్వే నెం. 2	సర్వే నెం. 3/2	సర్వే నెం. 3/3	రంప చోడవరం	---
మొత్తం:			19.77							

పని గంటల సమయంలో 15 ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారికి అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం**

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/66/2023 — ఫారం-సి — ది.03-02-2023

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామంలోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒనప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తం** భూసేకరణ నిమిత్తం దేవీపట్నం మండలం, **పోతన్నదొరపాలెం గ్రామము** నందు ఎ.8.85 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం — గ్రామం: పోతన్నదొరపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం. సబ్ డివిజన్ నెం.	పూర్తి విస్తీర్ణం ఎకరాలు	భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	భూ స్వభావం	యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు	దిక్కులు వివరములు ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	భూమిపై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	14/3	3.68	3.68	పుంజ	చవలం శ్రీనివాసు దొర (తండ్రి) బాలు దొర	సర్వే నెం. 15	సర్వే నెం. 15	సర్వే నెం. 14/4	సర్వే నెం. 13,14/2	జీడిమామిడి-138 మామిడి-2
2	15/2	1.97	1.97	పుంజ	చవలం శ్రీనివాసు దొర (తండ్రి) బాలు దొర	సర్వే నెం. 15/1	సర్వే నెం. 15/3A	సర్వే నెం. 14	సర్వే నెం. 6,13	---
3	15/3A	3.20	3.20	పుంజ	చవలం శ్రీనివాసు దొర (తండ్రి) బాలు దొర	సర్వే నెం. 15/1	సర్వే నెం. 15/3B	సర్వే నెం. 14	సర్వే నెం. 15/2	జీడిమామిడి-77
మొత్తం:			8.85							

పని గంటల సమయంలో 15 ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారికి అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం**

ప్రతాప్‌రెడ్డిని ఆర్‌జెడి పదవి నుంచి తొలగించాలి

చీఫ్ ఎన్నికల ముఖ్య అధికారికి టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కడప పాఠశాల విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి ప్రతాప్‌రెడ్డిని ఆ పోస్టు నుంచి తొలగించాలని చీఫ్ ఎలక్టోరల్ ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనాకు టిడిపి ప్రతినిధుల బృందం బుధవారం ఫిర్యాదు చేసింది. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కడప ఆర్‌జెడి పోస్టు నుంచి ఆయన్ను తప్పించాలని సిఇఒకు విజ్ఞప్తి చేశారు. గత నాలుగేళ్లుగా ఎస్‌సిఇఆర్‌టి (స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) డైరెక్టరుగా పనిచేస్తున్నారని, ఆయన సతీమణి బి కల్పలతారెడ్డి 2021 నుంచి కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గానికి వైసిపి ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె వైసిపి టీచర్స్ వింగ్ అధ్యక్షులుగా కూడా పనిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2021 ఎన్నికల సమయంలో ప్రతాప్‌రెడ్డి తన సతీమణిని ఎమ్మెల్సీగా గెలిపించుకునేందుకు తన కార్యాలయాన్ని ఉపయోగించుకున్నారని, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్‌గా తన అధికారిక సామర్థ్యాన్ని ఉపయోగించారని తెలిపారు. సెమినార్లు, సమీక్షల పేరుతో పలు సమావేశాలు నిర్వహించారని, నేడు అదే వైసిపికి అనుకూలంగా టీచర్లలో ప్రభావం తీసుకురావడానికి కడప ఆర్‌జెడి పద్ధతులనే పునరావృతం చేస్తునారని అన్నారు. సిఇఒను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పిల్లి మాణిక్యాలరావు, బుచ్చి రాంప్రసాద్, అడ్వకేట్ పారా కిషోర్ ఉన్నారు.

మోసగించడానికే రాజధానిపై నాటకాలు

టిడిపి నేతలు అశోక్ బాబు, రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజల్ని మోసగించడానికి, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికే జగన్, ఆయన పరివారం రాజధాని అంశంపై నాటకాలు ఆడుతున్నారని టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్ బాబు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. రాజధాని ముసుగులో కులతత్వాలు రెచ్చగొట్టి, ప్రాంతీయ వాదాన్ని తెరపైకి తెచ్చి ప్రజల్ని విభజించి పాలించాలని చూడటం జగన్ అండ్ కోకి న్యాయమా? అని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాబాయి హత్యకేసు, రాష్ట్రంపై పడిన అప్పుల భారం, ఉద్యోగులకు జీతాలు, ప్రజలకు సంక్షేమం అందించలేని దుస్థితిలో ఉన్నందునే ప్రభుత్వం విశాఖ రాజధాని అని పబ్బం గడుపుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఆరు నెలల్లో రాజధానిలో నిర్మాణ పనులు ప్రారంభించాలన్న హైకోర్టు తీర్పుపై మాత్రమే సుప్రీం కోర్టు స్టే ఇచ్చిందన్నారు. అమరావతి రాజధాని కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎక్కడా చెప్పలేదన్నారు. గతంలో మూడు రాజధానులని, ఇప్పుడు విశాఖపట్నమే రాజధాని అంటున్నారని, జగన్ ఎవరిని మోసగించడానికని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ముఖ్యమంత్రి, మంత్రులు, వైసిపి ఎంపిలు ఇష్టానుసారం ఎలా ప్రకటనలు చేస్తారని ప్రశ్నించారు.

గిరిజనుల గొంతుకోసిన జగన్ : నక్కా ఆంనద్‌బాబు

గిరిజనులను సిఎం జగన్ నమ్మించి గొంతుకోశారని టిడిపి మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. గిరిజనుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి వారిపైనే కక్ష సాధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంత్ సేవాలాల్ 284వ జయంతి కార్యక్రమం టిడిపి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారని విమర్శించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన పంచాయతీలకు నిధులు మంజూరు చేయలేదన్నారు. మాజీమంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ.. దళితులు, గిరిజనుల అభివృద్ధిని ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి ఎం దారునాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, దొన్ను దొర, మెగిలి కల్లయ్య, మానుకొండ శివప్రసాద్, సోమ్ల నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు

అధికారులతో కలెక్టర్ కృతిక సమీక్ష

ప్రజాశక్తి - కాకినాడ

వ్యవసాయం, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ శివారు భూములకు సైతం పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో

జెసి ఎస్. ఇలక్కియ, వ్యవసాయ, నీటిపారుదల, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో రబీ సాగునీరు , సాగునీటి వ్యవస్థపై కలెక్టర్ కృతికా శుక్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో రబీ సీజన్లో రైతులకు సక్రమంగా సాగునీరు పంపిణీ, వంతులు వారి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వ్యవసాయం, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ శివారు భూముల రైతులకు అవసరం మేరకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. క్రాస్ బండ్లు, ఆయిల్ ఇంజిన్స్, కాలువల్లో పేరుకుపోయిన పూడికలు, గుర్రపు డెక్క తొలిగింపు వంటి పనులకు నిధులు మంజూరు అయ్యాయని ప్రతిపాదనలు పంపిన ప్రాంతాల అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాపై కెనాల్స్ బృందాలు ఏర్పాటు చేసుకుని నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా రబీ సీజన్లో సాగు, తాగు నీటిని ఆక్వా, ఇతర ప్రయోజనాలకు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్టు కలెక్టరు స్పష్టం చేశారు. సాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు తెలిపారు. కాజులూరు, కరప, కాకినాడ గ్రామీణం, పెదపూడి, గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, తొండంగి మండలాల అధికారులతో సాగునీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్, ధవళేశ్వరం ఎస్‌ఈ జీ.శ్రీనివాసరావు, డ్రెయిన్స్ ఇఇ కె.సుబ్బయ్య, పెద్దాపురం ఇఇ రాంగోపాల్, ఏపీఈపీడీసీఎల్ ఇఇ ప్రసాద్ పాల్గొన్నారు.

మా పొలాలకు నీరు ఇవ్వండి

కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పత్తిగొంది చివరి గ్రాంట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు వెయ్యి మందికి పైగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్నామని, మాకు వ్యవసాయమే జీవనోపాధిని, కానీ మాకు నీరు ఇవ్వకుండా పొలాలను ఎండగట్టేస్తూ తీవ్ర నష్టాన్ని గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన శ్రీనివాసరాజు, గోవిందు, పంపన శీను, కృష్ణలు మాట్లాడుతూ, అధికారులు రబీకి పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని పంటను వేసుకోమని చెప్పడంతో సుమారు వెయ్యి మంది పైగా నాట్లు వేసి ఇప్పటివరకు ఎకరానికి రూ.30వెలు వరకూ ఖర్చు చేశామన్నారు. కోటిపల్లి దిగువ కాలువ నుంచి మసకపల్లి వరకు నాలుగు వంతులు ఇస్తున్నారని, గ్రాంట్ కాలువకు ఒకరోజు నీరు ఇస్తున్నారని, వచ్చిన నీరు ఇందులో బోర్లు వేసి పక్కన ఉన్నవాళ్లు తడిపేస్తున్నారన్నారు, పత్తిగొంది దోను దాటి నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నీరు ఇవ్వలేనని ఆనాడు చెబితే నాట్లు వేసేవారం కాదని, ఇప్పుడు తీవ్ర నష్టంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో తీవ్ర ఆందోళనకు ఉద్యమిస్తామని రైతుల హెచ్చరించారు.

వారం రోజులపాటు తాళ్లరేవుకే సాగునీరు

తాళ్లరేవు మండల రైతుల ధర్నాకు స్పందించిన అధికారులు వారం రోజులు పాటు తాళ్ళరేవు మండలానికి ప్రత్యేకంగా సాగునీటి వంతు కేటాయించనున్నట్లు ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాస్, ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్‌తో కలిసి తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు కోరిన మీదట వారు స్పందించారు. మసకపల్లి లాకు నుంచి మండలంలోని టై లాండ్ (శివారు) భూములకు పూర్తిస్థాయిలో గురువారం నుంచి వారం రోజుల పాటు సాగునీరు అందిస్తామన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం పి. మల్లవరం పంచాయతీ శివారు పత్తిగొంది, గ్రాంటు ప్రాంతాల్లో ఇరిగేషన్ ఎస్ఇ జి. శ్రీనివాస్, ఇఇ పి విజయ్ కుమార్, డిఇ వి.రామకృష్ణ, జెఇ జి. ఈశ్వర్‌లతో కలిసి ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పర్యటించి నీరు లేక ఎండిపోతున్న వరిచేలను పరిశీలించారు. వారి వెంట ఎంపీపీ రాయుడు సునీత, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడిపూడి శివన్నారాయణ, రాయుడు గంగాధర్, కొండ, వైదాడి ధర్మారావు ఉన్నారు.

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/67/2023 — ఫారం-సి — ది.03-02-2023

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న దేవీపట్నం మండలం, కొండమొదలు గ్రామంలోని గిరిజన రైతులకు "పరస్పర అవగాహన ఒప్పందం ప్రకారం" భూమిని కేటాయించు నిమిత్తం భూసేకరణ నిమిత్తం** గంగవరం మండలం, **కొండలంపాలెం గ్రామము** నందు ఎ.3.63 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: గంగవరం — గ్రామం: కొండలంపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం. సబ్ డివిజన్ నెం.	పూర్తి విస్తీర్ణం ఎకరాలు	భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	భూ స్వభావం	యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు	దిక్కులు వివరములు ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	భూమిపై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	27/3	3.63	3.63	పుంజ	చవలం సత్యవేణి (తండ్రి) సత్యనారాయణ	సర్వే నెం. 27/1,2&29	సర్వే నెం. 27/1,5	సర్వే నెం. 17&27/4	సర్వే నెం. 17&28	---
మొత్తం:			3.63							

పని గంటల సమయంలో 15 ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారికి అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

బట్టలు మాసిపోయాయి. జుత్తు జడలు కట్టింది. తన పేరు తప్ప, ఇంకేమి చెప్పలేని అమాయకుడు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన యూట్యూబర్ మాలి దీన్ని చూసి చలించిపోయాడు. ఓ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న ఆ వ్యక్తిని తనతో పాటు షెలూన్ షాపుకు తీసుకెళ్లి తల నీలాలు తీయించాడు. స్నానం చేయించి, కొత్త దుస్తులు ఇచ్చాడు. మంచి భోజనం పెట్టించాడు. ఆయన తన యూట్యూబ్ ఛానల్ 'మళ్లి మళ్లి 123'లో ఆ వీడియోను అప్‌లోడ్ చేశాడు. ఆ ఛానల్‌ను ఫాలో అవుతున్న గేదెలవానిపేటకు చెందిన సాధు అప్పలనాయుడు ఆ వీడియోను చూశాడు. నాలుగేళ్లుగా కనిపించకుండా పోయిన కామరాజుగా గుర్తించాడు. పూర్తి వివరాలిలా ఉన్నాయి.

ఆమదాలవలస మున్సిపాలిటీ నాలుగో వార్డు గేదెలవానిపేటకు చెందిన సాధు కామరాజు(42) నాలుగేళ్ల క్రితం తాపీ పని కోసం స్వగ్రామానికి చెందిన వారితో తిరుపతి కూలి పనులకు వెళ్లాడు. మార్గం మధ్యలో నెల్లూరులో రైలు దిగిపోయాడు. ఆయన అమాయకత్వం కారణంగా ఊరు పేరు చెప్పలేని పరిస్థితిలో ఉండటంతో అక్కడే ఉండిపోయాడు. గేదెలవానిపేట గ్రామ ప్రజలు ఆయన ఆచూకీ కోసం ఎంత వెతికినప్పటికీ అతని ఆచూకీ దొరకలేదు. చివరకు కోవిడ్ మొదటి, రెండవ దశలో చనిపోయి ఉంటాడని భావించారు. నాలుగేళ్లు కావడంతో కామరాజును అందరూ మరిచిపోయారు. నాలుగేళ్ల తరువాత నెల్లూరు జిల్లా కావలికి చెందిన యూట్యూబర్ మాలి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న ఓ వ్యక్తిని చూసి చలించిపోయాడు. ఆయనను ఆదరించిన వీడియోను 'మళ్లి మళ్లి 123' యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ వీడియో చూసిన అప్పలరాజు మాలిని సంప్రదించాడు. ఆయన కనిపించకుండా పోయిన కామరాజు అని, ఆయనది మా గ్రామమే అని చెప్పాడు. మాలి ఆయన మాటలను నమ్మలేదు. దీంతో కుటుంబసభ్యులు కామరాజు ఫొటోలను వాట్సాప్‌లో షేర్ చేశారు. మాలికి నమ్మకం కలిగి కామరాజును గ్రామానికి తీసుకువచ్చారు. కామరాజుకు తల్లి, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య నాలుగున్నరేళ్ల క్రితమే చనిపోయింది.

మాలికి సన్మానం

యూట్యూబర్ మాలి కామరాజను గ్రామానికి బుధవారం తెచ్చి, కుటుంబసభ్యులకు అప్పగించాడు. చనిపోయాడనుకొన్న వ్యక్తిని ఇంటికి తీసుకొచ్చిన మాలిని కుటుంబసభ్యులు అభినందించారు. మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదని ఆనందపరవశమయ్యారు. హరే రామ నగర సంకీర్తన సభ్యుల సమక్షంలో కుటుంబసభ్యులు, గ్రామస్తులు, గ్రామ గ్రీన్ యూత్ ఆనంద సన్మాన సభను ఏర్పాటు చేశారు. మాలిని ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో గ్రీన్ యూత్ సభ్యులు సాధు మధుసూదనరావు, బగ్గు నరసింహులు, పసగాడ గోవిందరావు, నక్క అశోక్, బాలసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై సచివాలయాల పెత్తనం సరికాదు

- ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి- పాచిపెంట

అంగన్‌వాడీల బయోమెట్రిక్ నమోదు బాధ్యతను సచివాలయాలకు అప్పజెప్పే లోచనను తక్షణమే విరమించుకోవాలని, అంగన్వాడీలపై సచివాలయాల ఉద్యోగుల పెత్తనం సరైంది కాదని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు టి.ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. అంగనవాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, పిల్లలు, బాలింతలకు సచివాలయాల్లో బయోపిక్ వేసే బాధ్యతను అంగన్‌వాడీలకు అప్పగించడం సరైంది కాదన్నారు. దీనివల్ల అంగన్‌వాడీ కార్యర్తలు ఉద్యోగాలు మానుకొని సచివాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బయోమెట్రిక్ పద్ధతి వల్ల లబ్ధిదారులు, అంగన్‌వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున పాత పద్ధతిలోనే తల్లులకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పైడిరాజు, మహిళా సంఘం నాయకులు లక్ష్మి, సిటియు నాయకులు కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

జి20 సమావేశాలకు ఏర్పాట్లు

- జివిఎంసి కమిషనర్ రాజాబాబు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్, 28, 29, 30 తేదీల్లో జరగనున్న జి-20 సమావేశాలకు ముమ్మర ఏర్పాట్లు చేపట్టామని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు తెలిపారు. జివిఎంసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ సమావేశాల నేపథ్యంలో విశాఖ నగరంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సమావేశాలకు జివిఎంసి తరుపున సుందరీకరణ, రోడ్ల మరమ్మత్తులు, పెయింటింగ్, బీచ్ డెవలప్‌మెంట్, జంగిల్ క్లీనింగ్ విభాగాల్లో పనులు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. నగరంలో ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తులకు ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటుకు స్థలాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. రవాణాకు ఇబ్బంది లేకుండా ఖాళీగా ఉన్న సర్వీస్ రోడ్లలో ఈ వెల్డింగ్ జోన్లు ఏర్పాటుకు ప్రయత్నం జరుగుతున్నట్లు వివరించారు. తెలుగుతల్లి వంతెన కింద ఉన్న ప్రాంతమంతా మొక్కలతో సుందరంగా తయారు చేస్తామని తెలిపారు. జివిఎంసి కార్యాలయంలో డోర్ లాకింగ్ సిస్టమ్‌పై వివరణ ఇస్తూ ఉద్యోగులు కార్యాలయంలో ఎంత సమయం ఉంటున్నారన్న విషయం నిర్ధారణ అవుతుందని చెప్పారు. ఉద్యోగులను మానిటరింగ్ చేసేందుకే ఈ ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నామని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఫ్రంట్ డెస్క్ ఏర్పాటుచేస్తామని, అక్కడి నుంచి వారు వెళ్లాల్సిన విభాగానికి అక్కడ ఉండే అటెండర్ ద్వారా అనుమతి కల్పిస్తామని తెలిపారు. ఆర్‌కె.బీచ్‌లో రద్దీని నివారించేందుకు ప్రత్యామ్నాయంగా జోడిగుళ్లపాలెం, సాగర్‌నగర్, ఇస్కాన్ టెంపుల్ వద్ద సముద్రతీరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

కర'కట్టరా'?

- 2007లో మొదలైన పనులు
- 15 ఏళ్లుగడుస్తున్నా ఎక్కడి పనులు అక్కడే

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

15 ఏళ్ల క్రితం ప్రారంభమైన వంశధార, నాగావళి కరకట్టల నిర్మాణ పనులు నేటికీ ఒక కొలిక్కి రాలేదు. అధికార మార్పిడి జరుగుతున్న ప్రతి సందర్భంలోనూ నిర్మాణ సంస్థలు మారడటంతో కరకట్టల కథ మళ్లీ మొదటికే వస్తోంది. 2007లో కాంగ్రెస్ పార్టీ హయాంలో మొదలైన పనులు ఏ దశలో నిలిచిపోయాయో అదే స్థితిలో ఉన్నాయి. టిడిపి ప్రభుత్వం కొత్త నిర్మాణ సంస్థలకు పనులు అప్పగించడం, అంచనా వ్యయం పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతోనే సరిపెట్టింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తొలుత వరద ముప్పు తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించింది. ప్రభుత్వ సూచనలకనుగుణంగా 2021 మేలో అధికారులు ప్రతిపాదనలు పంపినా నేటికీ ఆమోదం తెలపలేదు. వేసవి నేపథ్యంలో పనులు చేపట్టేందుకు అనువైన కాలం కావడంతో ప్రభుత్వం అనుమతి కోసం అధికారులు వేచిచూస్తున్నారు.

వంశధార నదిపై నిర్మించాల్సిన కరకట్టలను నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. మొదటి ప్యాకేజీ పనిని 2007 ప్రారంభంలో రూ.44.77కోట్లతో ప్రారంభించారు. 2010 జూన్ నాటికి సంబంధిత నిర్మాణ సంస్థ ఏడు శాతం మాత్రమే పనిచేసి నిలుపుదల చేసింది. ప్యాకేజీ-2 పనులను అదే సంస్థ రూ.27.29 కోట్లతో పనులను దక్కించుకుంది. పనులను 2007లో ప్రారంభించి, 2011 మార్చి నాటికి 5.66 శాతం పనులను పూర్తి చేసి మిగిలిన పనిని చేయలేమంటూ చేతులెత్తేసింది. ప్యాకేజీ-3 పనులను కూడా 2007 ప్రారంభంలో రూ.49.16 కోట్లతో ప్రారంభించారు. 2010 జులై నాటికి 2.45శాతం పనులు పూర్తి చేసి, అర్ధాంతరంగా విడిచిపెట్టేసింది. మూడు ప్యాకేజీలకు ఒకే నిర్మాణ సంస్థ పని దక్కించుకోగా, ప్యాకేజీ-4 పనులను వేరే నిర్మాణ సంస్థ చేజిక్కుంచుకుంది. 2009లో రూ.56.60 కోట్లకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ 21.34 శాతం పనులు పూర్తి చేసి అర్ధాంతరంగా విడిచిపెట్టేసింది. ఆయా నిర్మాణ సంస్థలు ఎంత మేర పనులు చేసి ఆపేశాయో అక్కడ నుంచి నేటి వరకు అదనంగా ఒక్క శాతం పనులు కూడా జరగలేదు. కరకట్టల నిర్మాణానికి పెద్ద ఎత్తున భూమిని సేకరించాల్సి ఉండటం, భూసేకరణకు అధికంగా నిధులు వెచ్చించాల్సి రావడంతో ప్రభుత్వం ఉన్న పళంగా కరకట్టలను ఆపేసింది.

నాగావళి కరకట్టల పనులూ నిలిపివేత

నాగావళి నదిపై నిర్మిస్తున్న కరకట్టలు కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో నిర్మిస్తున్న కరకట్టలను ప్యాకేజీగా పనులుగా చేపడుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన గాయత్రి ప్రాజెక్ట్స్ సంస్థ రూ.61.45 కోట్లకు పనులను దక్కించుకుంది. 2008లోనే పనులను ప్రారంభించింది. ఇప్పటికి కూడా పనుల్లో పెద్దగా పురోగతి కనిపించడం లేదు. జిల్లా పరిధిలో 51.88 కిలోమీటర్ల మేర వరద కట్ట నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు 17.29 కి॥మీ పొడవు మేర మాత్రమే పని పూర్తయింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 25 శాతం కంటే తక్కువ ఖర్చు చేసి పనులను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ మే 29, 2019న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు ఎక్కడి పనులను అక్కడే నిలిపేశారు.

ప్రాధాన్యతా పనులకూ ఆమోదం తెలపని ప్రభుత్వం

వంశధార, నాగావళి నదుల వరదల నుంచి అధిగమించడానికి గతంలో కరకట్టల పనులను ప్రారంభించినా ఫలితం లేకపోయింది. 2009-10 మధ్య కాలం వరకు కాస్తాకూస్తో పనులు జరిగినా ఆ తర్వాత నుంచి ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 25శాతంలోపు ఖర్చయిన పనులను నిలిపేసి వరద ముప్పు తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలంటూ అధికారులను ఆదేశించింది. ముంపు తీవ్రత అధికంగా ప్రాంతాలను గుర్తించి అందులో ముఖ్యమైన పనులకు ప్రాధాన్యమివ్వాలన్న ప్రభుత్వ ఆదేశాలతో నాగావళి కరకట్టలకు సంబంధించి అధికారులు తొలుత ఐదు ప్రాంతాలను గుర్తించారు. వాటిలో కరకట్టల నిర్మాణానికి రూ.119 కోట్లు అవసరం అవుతాయని అధికారులు ప్రాతిపాదించారు. అదే విధంగా వంశధారపై 22.77 కి.మీ మేర కరకట్టలను నిర్మించేందుకు రూ.126 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నాగవాళి, వంశధార నదులపై వరద ముంపు తీవ్రంగా ఉన్న ప్రాంతాలపై ప్రతిపాదనలు పంపి ఏడాదన్నర గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ ఆమోదం తెలపలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

Ref No. B1/222/2022 ది.04-02-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈక్రింది షెడ్యూల్‌లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య. 95.25 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, కొండమొదలు (బిట్-4) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013వ సంవత్సరం, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున, ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య. 95.25 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపు నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం: దేవీపట్నం గ్రామం: కొండమొదలు (బిట్-4)

క్రమ సంఖ్య	సర్వే నెం. స.డి.నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య. సెంట్లు	భూ సేకరణ క్రింద విస్తీర్ణం య. సెంట్లు	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా: ఎ-రిజిస్టర్ ప్రకారం	వెబ్ అడంగల్ ప్రకారం	సంబంధిత ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములు వగైరా వివరాలు
1	111/3	రైతు పుంజ	5.04	5.04	కొవ్వాసి సంకురు దొర (తండ్రి) గంగన్న దొర	కొవ్వాసి బజారమ్మ (భర్త) సంకురు దొర		112	139	116	111/1	
2	112/2	రైతు పుంజ	2.35	2.35	గొర్రెల బజారమ్మ (భర్త) సీతయ్య	గొర్రె బజారమ్మ (భర్త) సీతయ్య		115	108	111	113	తాడి-95 మామిడి-2
3	113/2	AWD	2.47	2.47	గయ్యాళు	రవ్వ చిన్నయ్య (తండ్రి)పండు		114	107	112	కొండ	
4	114/1	AWD	3.09	3.09	--	కొవ్వాసి గంగరాజు (తండ్రి) సంకురు దొర		కొండ	113	115	కొండ	
5	114/3	AWD	2.03	2.03	--	కుండ్ల రామిరెడ్డి	పల్లాల అప్పాయమ్మ (భర్త) రామిరెడ్డి కుండ్ల రారయిరెడ్డి (తండ్రి) చిన్నా రెడ్డి కుండ్ల నాగిరెడ్డి (తండ్రి) గంగరాజు కుండ్ల వీరమ్మ (భర్త) పెద్దిరెడ్డి కుండ్ల కృష్ణా రెడ్డి (తండ్రి) బుల్లబ్బాయి రెడ్డి స్కైలాబ్ కాంతామణి	కొండ	113	115	కొండ	తాడి-301 మామిడి-6 చింత-7 వేప-4 కుంకుడు-2
6	115	AWD	8.81	8.81	--	కుండ్ల రామిరెడ్డి	పల్లాల అప్పాయమ్మ (భర్త) రామిరెడ్డి కుండ్ల రారయిరెడ్డి (తండ్రి) చిన్నా రెడ్డి కుండ్ల నాగిరెడ్డి (తండ్రి) గంగరాజు కుండ్ల వీరమ్మ (భర్త) పెద్దిరెడ్డి కుండ్ల కృష్ణా రెడ్డి (తండ్రి) బుల్లబ్బాయి రెడ్డి స్కైలాబ్ కాంతామణి	117	112	111	114	తాడి-401 మామిడి-1 చింత-4
7	117/3	AWD	0.64	0.64	గయ్యాళు	కుండల పెద్దిరెడ్డి (తండ్రి)చిన్నా రెడ్డి		కాలువ	రోడ్డు	115	118	తాడి-24
8	117/5	రైతు పుంజ	3.98	3.98	ఇల్లా పెంటరెడ్డి (తండ్రి) ఎర్రం రెడ్డి	ఇల్లా దేవిరెడ్డి (తండ్రి)పెంటరెడ్డి		కాలువ	రోడ్డు	115	118	తాడి-205 చింత-8 మామిడి-7 వేప-1 టేకు-2 పెంకుటిల్లు-1
9	117/6	రైతు పుంజ	1.53	1.53	ఇల్లా పెంటరెడ్డి (తండ్రి) ఎర్రం రెడ్డి	ఇల్లా దేవిరెడ్డి (తండ్రి)పెంటరెడ్డి		కాలువ	రోడ్డు	115	118	--
10	118/1A	AWD	3.78	0.76	గయ్యాళు	చెదల అక్కమ్మ (భర్త)లచ్చిరెడ్డి	కుండ్ల బుల్లమ్మ (భర్త) సుగ్గిరెడ్డి	కాలువ	రోడ్డు	115	రోడ్డు	తాడి-38 మద్దిi-6 వెలగ-2 చింత-2
11	118/1B			0.77		కత్తుల బుల్లమ్మ (భర్త) రామమిరెడ్డి	ములుగుల వీరపురెడ్డి (తండ్రి) లచ్చిరెడ్డి	కాలువ	రోడ్డు	115	రోడ్డు	
12	118/1E			0.74		కత్తుల పండమ్మ (భర్త)ఎర్రం రెడ్డి	అరగాటి లక్ష్మి					
13	118/2	AWD	6.30	6.30	గయ్యాళు	కుండల గంగరెడ్డి (తండ్రి)చిన్నా రెడ్డి		రోడ్డు	కాలువ	115	రోడ్డు	తాడి-36 మామిడి-3 వేప-2
14	121/2	AWD	1.85	1.85	గయ్యాళు	వెట్టి లక్ష్మి (భర్త)సీతారామయ్య		120	123/2	121/3	125	-
15	121/3A	AWD	3.31	2.82		చోడి రామశెట్టి (తండ్రి)చిన్నలు దొర		120	123/2	122	121/1	తాడి-21 0 విప్ప-2 చింత-4
16	122/2B	AWD	2.67	1.09	గయ్యాళు	చోడి సుబ్బయ్య (తండ్రి)బుచ్చయ్య		122/1	122/3	122/1	121	తాడి-231 చింత-5 విప్ప-5 మామిడి-3 కుంకుడు-1 ఇండిగ-1 టేకు-8 వెగిశ-2
17	122/2A			1.09		చోడి పెద ముత్తమ్మ (భర్త)చిన్నయ్య		122/1	122/3	122/1	121	-
18	123/4	AWW	1.04	1.04	--	వెట్టి లక్ష్మి (భర్త)సీతారామయ్య		123/3	కొండ	123/5	123/2	తాడి-40 మామిడి-2
19	123/5	AWW	0.62	0.62	--	కాకా చిన్నయ్య దొర (తండ్రి) బాలయ్య		123/3	123/8	123/6	123/4	మామిడి-2 తాడి-20
20	123/7	AWW	1.04	1.04	--	స్వయం భీముడు (తండ్రి) దూలయ్యా		122	123/6	కొండ	123/6	
21	123/8	AWD	0.82	0.82	గయ్యాళు	కాకా చిన్నయ్య దొర (తండ్రి) బాలయ్య		123/6	కొండ	123/9	123/5	
22	123/9	AWW	1.22	1.22	--	స్వయం భీముడు (తండ్రి) దూలయ్యా		123/6	కొండ	కొండ	123/8	చింత-13
23	124/2	AWW	2.79	2.79	--	వెట్టి లక్ష్మి (భర్త)సీతారామయ్య	సోడి రామశెట్టి (తండ్రి) చిన్నాలు దొర	123/6	కొండ	కొండ	123/8	
24	124/3	AWD	1.33	1.33	గయ్యాళు	కూసం రాముడు (తండ్రి)వీరయ్య		124/1	124/4	124/2	125	
25	124/4	AWD	3.88	3.88	గయ్యాళు	కారం వెంకయ్య (తండ్రి)సీతయ్య		124/3	కొండ	124/2	125	
26	130/4	AWD	0.52	0.52	గయ్యాళు	కూసం రాముడు (తండ్రి)వీరయ్య		130/3	131	131	130/3	
27	133/A	రైతు పుంజ	12.08	6.05	1) పొత్తుల గోపాల కృష్ణా మూర్తి 2) పొత్తుల శివానందం (తండ్రి) వెంకట రామ పాపారావు	పోతుల గోపాల కృష్ణమూర్తి (తండ్రి)వెంకట రామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్న లచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్న కృష్ణారెడ్డి,చింతలాడ ముత్యాలమ్మ సంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు పూసం జోగారావు, మడి భద్రమ్మ కొవ్వాసి కన్నయ్య మడకం రామారావు మిడియం బజారు కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్ మడకం రామాయమ్మ వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ	132	కొండ	కొండ	135	
28	133/B			6.03		పోతుల శివానంద (తండ్రి) వెంకటరామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్న కృష్ణారెడ్డి, చింతలాడ ముత్యాలమ్మ సంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు పూసం జోగారావు, మడి భద్రమ్మ కొవ్వాసి కన్నయ్య మడకం రామారావు మిడియం బజారు కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్ మడకం రామాయమ్మ వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ	132	కొండ	కొండ	135	
29	134	AWD	3.06	3.06	--	నడిపూడి రాజారెడ్డి (తండ్రి)లచ్చి రెడ్డి		135	కొండ	కొండ	166	
30	135/A	రైతు పుంజ	12.75	6.37	1) పొత్తుల గోపాల కృష్ణా మూర్తి 2) పొత్తుల శివానందం (తండ్రి) వెంకట రామ పాపారావు	పోతుల గోపాల కృష్ణమూర్తి (తండ్రి)వెంకట రామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్న కృష్ణారెడ్డి, చింతలాడ ముత్యాలమ్మ, నంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు, పూసం జోగారావు, మడి భద్రమ్మ, కొవ్వాసి కన్నయ్య, మడకం రామారావు, మిడియం బజారు, కేరం చిట్టమ్మ చోడే బుచ్చిరాజు, చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్, మడకం రామాయమ్మ, వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ	137	134	133	136	
31	135/B			6.37		పోతుల శివానంద (తండ్రి) వెంకటరామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్నకృష్ణారెడ్డి,చింతలాడ ముత్యాలమ్మ సంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు పూసం జోగారావు, మడి భద్రమ్మ కొవ్వాసి కన్నయ్య మడకం రామారావు మిడియం బజారు కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్ మడకం రామాయమ్మ వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ					
32	136/2A	రైతు పుంజ	0.20	0.10	1) పొత్తుల గోపాల కృష్ణా మూర్తి 2) పొత్తుల శివానందం (తండ్రి) వెంకట రామ పాపారావు	పోతుల గోపాల కృష్ణమూర్తి (తండ్రి)వెంకట రామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్న కృష్ణారెడ్డి, చింతలాడ ముత్యాలమ్మ, నంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు, పూసం జోగారావు, మడి భద్రమ్మ, కొవ్వాసి కన్నయ్య, మడకం రామారావు, మిడియం బజారు, కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు, చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్, మడకం రామాయమ్మ, వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ	136/3	136/3	136/3	147	
33	136/2B			0.10		పోతుల శివానంద (తండ్రి) వెంకటరామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్నకృష్ణారెడ్డి,చింతలాడ ముత్యాలమ్మ సంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు, పూసం జోగారావు, మడి భద్రమ్మ, కొవ్వాసి కన్నయ్య, మడకం రామారావు,	136/3	136/3	136/3	147	

తరువాయి 9 లో

మహాసభ ప్రారంభ సూచికగా సంఘం జెండా ఎగురవేస్తున్న విజయరాఘవన్, అమరవీరులకు నివాళులర్పిస్తున్న బిమన్ బసు, వి వెంకటేశ్వర్లు, దదాల సుబ్బారావు, శ్రమజీవుల ఆటాపాటా, మహాసభలో ప్రసంగిస్తున్న వెంకట్

ఉమ్మడి పోరాటాలే మార్గం

వ్యవసాయ కార్మికసంఘం మహాసభలో తపన్‌సేన్

జ్యోతిబసు నగర్ నుండి ప్రజాశక్తి ప్రతినిధి

కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా చేసే పోరాటాలతోనే దేశంలో పేద ప్రజల మనుగడ సాధ్యమవుతుందని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ మహాసభలో సౌహార్ధ సందేశం ఇచ్చిన ఆయన అటువంటి ఉమ్మడి పోరాటాల ద్వారానే పేదరిక నిర్మూలన, ప్రజల హక్కుల సాధన సాధ్యమవుతుందని చెప్పారు. ఇటీవల కాలంలో అన్నిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, మతోన్మాదుల దాడులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని అన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులని విడివిడిగా చూడకుండా ప్రజలందరి పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పోరాటాలు సాగాలన్నారు. పేదరికం పోకుండా ఉద్యమాలు ముందుకు సాగవని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బిజెపి దెబ్బతీస్తోందని, నియంతృత్వ విధానాలు అమలు చేస్తోందని దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు.

అమరులకు నివాళి

దేశంలో అనేక సమయాల్లో అశువులు బాసిన అమరవీరులకు మహాసభ నివాళి అర్పించింది. ఎఐఎడబ్ల్యు జాయింట్ సెక్రటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి సంతాపం ప్రకటించారు. అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి సంతాపం వ్యక్తం చేశారు. రైతాంగ పోరాట సమయంలో మరణించిన 735మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికీ మహాసభ సంతాపం ప్రకటించింది. వీరితోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్మాదులు చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులకు సంతాపం తెలిపింది.

ఆత్మహత్యలకు పాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ సంతాపం ప్రకటించారు. హిందూత్వ వాదుల చేతుల్లో హతులైనవారికి, సిఎఎ ఆందోళనల్లో ప్రభుత్వ హింసలో ప్రాణాలు కోల్పోయినవారికి, వేర్పాటు వాదులు, ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికీ సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

మహాసభలో ప్రసంగిస్తున్న తపన్‌సేన్

క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బిజెపి దాడులను ఎదుర్కొంటున్నామని, అదే సమయంలో కార్యకర్తలు, వాలంటీర్లు కష్టపడి ఏర్పాట్లను పూర్తి చేశారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ సందర్భంగా తొలిరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. బెంగాల్లోని మిడ్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ మరోసారి ఇక్కడ జరగడం అనందంగా ఉందని తెలిపారు.. వామపక్ష ఉద్యమంలో బెంగాల్‌కు ముఖ్యంగా హౌరా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు అనంతరం ఇటీవల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇచ్చిన వారిపైనా ఒత్తిడులు పెంచిందని పేర్కొన్నారు. కలకత్తా, హౌరా లాంటి నగరాల్లో ప్రస్తుతం భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రశ్నిస్తే చంపడం, దాడులు చేయడం తృణమూల్ పనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

మహాసభ నిర్వహణకు కమిటీల ఏర్పాటు

మహాసభ నిర్వహణకు వివిధ కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహాసభ ఆమోదం తెలిపింది. అధ్యక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎస్.అంబిక, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూప్‌చంద్ ఛానూ, బ్రిజ్‌లాల్ భర్తీ

తీర్మానాల కమిటీ : వి.శివదాసన్, ఎన్.చంద్రన్, తుషార్‌ఘోష్, ఆర్.వెంకట్రాములు, దుర్గాస్వామి, శ్యామల్‌దే, చంద్రప్ప హొస్కేర,

అర్హతల కమిటీ : విక్రమ్‌సింగ్, సిబి దేవదర్శనమ్, ఎ.అమృతలింగం, డి.సుబ్బారావు, బి.ప్రసాదు, బోలాప్రసాదు దివాకర్, సరితా శర్మ, ప్రేమసింగ్, నిర్బన్ సర్దార్

మినిట్స్ కమిటీ : బలిరామ్ బుంబే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టర్, షకీర్ హుస్సేన్, సతీష్‌కుమార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

స్టీరింగ్ కమిటీ : ఎ.విజయరాఘవన్, బి.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టర్, అమియపాత్ర, భానూలాల్ సాహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూప్, చాంద్‌ఛాను, కె.కోమలకుమారి, తుషార్‌ఘోష్, వి.వెంకటేశ్వర్లు, బ్రిజ్‌లాల్ భార్తి, వి.శివదాసన్, విక్రమ్‌సింగ్

సంపూర్ణ మద్దతు

భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్

పేదరికంపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న ఈ మహాసభకు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ సంపూర్ణ మద్దతిస్తున్నట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి నిర్మల్ చెప్పారు. సౌహార్ధ సందేశమిస్తూ ఆయన కేంద్రంలో బిజెపికి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తూ బిజెపి ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని ఐక్యంగా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని అన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో ముందుకు : ఐద్వా

బెంగాల్లో సుదీర్ఘకాలం తరువాత జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో ఐద్వా తరుపున సౌహార్ధ సందేశం ఇవ్వడం సంతోషంగా ఉందని ఐద్వా జాతీయ నాయకులు, బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక ఘోష్ అన్నారు. దేశంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, ముఖ్యంగా వ్యవసాయ కార్మిక రంగంలో ఉన్న మహిళలపై వీటి ప్రభావం ఎక్కువగా పడుతోందని పేర్కొన్నారు.

బిజెపి మతోన్మాదాన్ని ఎదుర్కోవాలి : ఎస్ఎఫ్ఐ

దేశంలో బిజెపి మతోన్మాదం పెరుగుతోందని, విద్యావ్యవస్థలోనూ జొరబడి ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్ అన్నారు. సౌహార్ధ సందేశమిస్తూ దీనికి వ్యతిరేకంగా విద్యార్థులుగా తాము పోరాడుతున్నామని, అన్ని రంగాల ప్రజలను కలుపుకుపోవడం ద్వారా బిజెపిని అడ్డుకోవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగాలతో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విద్యా వ్యవస్థలో జరుగుతున్న మతోన్మాద చర్యలను అడ్డుకోవాలని అన్నారు.

ఎస్‌పి ఎంఎల్‌ఎ అబ్దుల్లా ఆజంఖాన్‌పై అనర్హతా వేటు

లక్నో : సమాజ్‌వాదీ పార్టీ ఎంఎల్ఎ అబ్దుల్లా ఆజంఖాన్‌పై బుధవారం అనర్హతా వేటు పడింది. 15ఏళ్ళ నాటి కేసులో ఆజంఖాన్‌కు రెండేళ్ళ జైలు శిక్ష విధిస్తూ మురదాబాద్ కోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో శాసనసభ సభ్యత్వానికి ఖాన్ అనర్హుడయ్యాడని అధికారులు తెలిపారు. దీంతో ఫిబ్రవరి 13 నుండి ఆయన స్థానం ఖాళీగా వుంటుందని తెలిపారు. అసెంబ్లీ సభ్యత్వం నుండి ఖాన్ ఇలా అనర్హుడు కావడం ఇది రెండోసారి. సీనియర్ ఎస్‌పి నేత ఆజంఖాన్ కుమారుడైన అబ్దుల్లా ఖాన్ రాంపూర్ జిల్లాలోని సూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

8 తరువాయి

							మిడియం బజారు, కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు, చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్, మడకం రామాయమ్మ, వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ					
34	136/3A	రైతు పుంజ	8.55	4.28	1) పొత్తుల గోపాల కృష్ణా మూర్తి 2) పొత్తుల శివానందం (తండ్రి) వెంకట రామ పాపారావు	పోతుల గోపాల కృష్ణమూర్తి (తండ్రి)వెంకట రామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్న కృష్ణారెడ్డి, చింతలాడ ముత్యాలమ్మ, నంబుడు ఆజాద్‌రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు, పూసం జోగారావు, మడి భద్రమ్మ, కొవ్వాసి కన్నయ్య, మడకం రామారావు, మిడియం బజారు, కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు, చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్, మడకం రామాయమ్మ, వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ	137	166	135	148	
35	136/3B			4.27		పోతుల శివానంద (తండ్రి) వెంకటరామ పాపారావు	పల్లాల పెద కృష్ణారెడ్డి,కత్తుల ఆదిరెడ్డి ఇల్లా అక్కమ్మ,పల్లాల బొజ్జిరెడ్డి ఇల్లా భూపతిరెడ్డి, చింతలాడ ఆదమ్మ కుండ్ల ఆదిరెడ్డి , పల్లాల చిన్నలచ్చిరెడ్డి ములుగు వీరపురెడ్డి, సాదల రామయ్యమ్మ చింతలాడ శారద,చింతలాడ సుందరమ్మ పల్లాల చిన్న కృష్ణారెడ్డి,చింతలాడ ముత్యాలమ్మ సంబుడు ఆజాద్ రెడ్డి, ముర్రం మల్లమ్మ, మడకం శ్రీరాములు, పూసం జోగారావు, మడి భద్రమ్మ, కొవ్వాసి కన్నయ్య, మడకం రామారావు, మిడియం బజారు, కేరం చిట్టమ్మ, చోడే బుచ్చిరాజు, చోడే బుల్లమ్మ, కుంజం వినోద్‌కుమార్, మడకం రామాయమ్మ, వెట్టి లక్ష్మి, చోడే గంగమ్మ					
	మొత్తం:		97.75	95.25								

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టంలోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

కృత్రిమ మేధస్సును అభివృద్ధిపరుస్తున్న క్యూబా?

హవానా : కృత్రిమ మేధస్సును అభివృద్ధిపరిచే దిశగా క్యూబా పయనిస్తోందా? అంటే అవుననే చెప్పాల్సి వస్తుంది. క్యూబన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యులతో క్యూబా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ కార్యదర్శి, క్యూబా అధ్యక్షుడు మిగ్యెల్ డియాజ్ కానెల్ బెర్ముడెజ్ సోమవారం జరిపిన సమావేశంలో ఈ ప్రశ్నకు సమాధానం లభించింది. మానవ సామర్ధ్యాలను పోలినటువంటి లక్షణాలతో ఏ పనినైనా చేయగల సాంకేతికతలను అభివృద్ధిపరచాలన్న క్యూబా వ్యూహంలోని అంశాలేంటి అన్న ప్రశ్నకు కూడా సమాధానం ఈ సమావేశంలో దొరికింది. కృత్రిమ మేధస్సు (ఎఐ)పై కాలానుగుణమైన పరిశోధన చేసే శాస్త్రవేత్తల బృందం క్యూబాలో వున్నారు. అయితే, ఈ సైద్ధాంతిక కార్యక్రమానికి ఉత్పాదకాభివృద్ధి తోడ్పాటు లేదని బృంద సభ్యులు తెలిపారు. ఎఐని అభివృద్ధిపరిచేందుకు క్యూబా మొదటినుండి పని ప్రారంభించనక్కరలేదు, ఇప్పటికే రవాణా, ఆరోగ్యం, ఇంధనం, పరిశ్రమలు, వ్యవసాయం, భద్రత వంటి రంగాల్లో అనేక అప్లికేషన్లను అభివృద్ధిపరిచిందని కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో ప్రొఫెసర్, ఎసిసి అధ్యక్షురాలు అయిన డాక్టర్ యాలె కేబాలెరో మోటా తెలిపారు. 'అభివృద్ధి కొరకు డిజిటల్ పరివర్తన పరిధిలోనే కృత్రిమ మేధస్సు' అనే అంశంపై పత్రాన్ని సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆమె, ఈ వ్యూహంలో ఇమిడివుండాల్సిన అంశాల గురించి మాట్లాడారు. కృత్రిమ మేధస్సును ఉపయోగించే కార్యకలాపాల్లో అన్ని నైతిక, చట్టపరమైన అంశాలు వుండాలని, ఈ మేరకు వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సి వుందని చెప్పారు.

ప్రతి పది మందిలో ఒకరికి మృత్యు శాసనం !

- పెరుగుతున్న సముద్ర మట్టాలతో పల్లపు ప్రాంతాలకు ముప్పు
- యుఎన్ చీఫ్ గుటెరస్ హెచ్చరిక

న్యూయార్క్ : పెరుగుతున్న సముద్ర మట్టాల వల్ల పల్లపు తీర ప్రాంతాల్లో, చిన్న చిన్న దీవుల్లో నివసించే కోట్లాదిమంది ప్రజలకు ముప్పు వుందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ హెచ్చరించారు. కాగా, 1900 నుండి సముద్ర మట్టాలు చాలా వేగంగా పెరుగుతున్నాయని కొత్త డేటా వెల్లడిస్తోంది. పెరుగుతున్న సముద్ర మట్టాలతో అంతర్జాతీయ శాంతి భద్రతల పర్యవసానాలపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి మంగళవారం మొదటిసారిగా చర్చించింది. ఆ సమావేశంలో గుటెరస్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్, చైనా, భారత్, నెదర్లాండ్స్ వంటి దేశాలకు అలాగే బ్యాంకాక్, బ్యూనస్ ఎయిర్స్, జకార్తా, లాగోస్, లండన్, లాస్‌ఏంజెల్స్, ముంబయి, మాపుటో, న్యూయార్క్, షాంఘై వంటి పెద్ద నగరాలు ముప్పు వుందన్నారు. పల్లపు ప్రదేశాల్లోని తీర ప్రాంతాల్లో దాదాపు 90కోట్ల మంది ప్రజలకు ఈ ముప్పు చాలా తీవ్రంగా వుందన్నారు. అంటే ఈ భూమండలంపై వున్న ప్రతి పది మందిలో ఒకరు ఈ ముప్పు బారిన పడే అవకాశాలు మెండుగా వున్నాయన్నారు. వాతావరణ మార్పులతో భూగోళం వేడెక్కుతోందని, హిమనదాలు, హిమ ఫలకాలు కరిగి నీరవుతున్నాయని నాసా డేటా పేర్కొంటోంది. దీంతో అంటార్కిటికాలో సగటున ఏటా దాదాపు 15వేల కోట్ల టన్నుల మంచు కరుగుతోందని గుటెరస్ చెప్పారు. మరోవైపు గ్రీన్‌లాండ్‌లో ఏటా 27000 టన్నుల మంచు కరుతోందన్నారు. గత 11వేల ఏళ్ళలో జరిగిన దానికన్నా గత శతాబ్ద కాలంలో అంతర్జాతీయంగా సముద్రాలు బాగా వేడెక్కాయని అన్నారు. 1.5 డిగ్రీల పరిమితిని దాటి మన భూగోళం వేగంగా వేడెక్కుతోంది. ఇది, ముప్పు వున్న అనేక దేశాలకు మరణ శాసనం వంటిదని అన్నారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో గౌతమ్ మల్హోత్రాకు 14 రోజుల కస్టడీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ కేసుపై రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. గౌతమ్ మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మనీ లాండరింగ్ కేసులో బుధవారంతో ఇడి కస్టడీ ముగియడంతో గౌతమ్ మల్హోత్రాను కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి మల్హోత్రాను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని ఇడి కోరింది. ఇడి వాదనతో ఏకీభవించిన రౌస్ అవెన్యూ కోర్టు, 14 రోజుల కస్టడీ విధించింది. అనంతరం తీహార్ జైలుకు గౌతమ్ మల్హోత్రాను పోలీసులు తరలించారు. తదుపరి విచారణ మార్చి 1కి వాయిదా వేశారు. ఫిబ్రవరి 8న గౌతమ్ మల్హోత్రాని ఇడి అరెస్టు చేసింది.

మీడియా స్వేచ్ఛపై దాడికి నిరసనగా 17న పాత్రికేయుల ధర్నా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిబిసి వార్తా ఛానల్‌పై వేధింపులకు దిగిన కేంద్ర ప్రభుత్వ చర్యను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) తీవ్రంగా ఖండించింది. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు నిరసనగా ఈ నెల 17న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ పాత్రికేయులు ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2002లో గుజరాత్ మత మారణహోమంలో నాటి ముఖ్యమంత్రి, నేటి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాత్రను బయటపెట్టినందుకు బిబిసి వార్తా కార్యాలయాలపై ఆదాయపు పన్ను అధికారులు సెర్చ్/సర్వే పేరుతో దాడులకు దిగడం పత్రికా స్వేచ్ఛపై పరోక్ష సెన్సార్షిప్‌కు పాల్పడటమేనని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న ఈ దాడులను ఎడిటర్స్ గిల్డ్‌తోపాటు ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా, కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్, రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్, నేషనల్ ఎలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తదితర సంస్థలు ఖండించాయన్నారు. నరేంద్ర మోడీ చర్యలను ఖండించాల్సిందిగా రాష్ట్రంలోని పాత్రికేయులకు, ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేశారు. 17వ తేదీన జరగనున్న ధర్నాల్లో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

త్రిపురలో అసాధారణ నిశ్శబ్దం

అగర్తలా : త్రిపుర రాష్ట్రవ్యాప్తంగా మరికొద్ది గంటల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అసాధారణమైన నిశ్శబ్దం నెలకొంది. నిన్నటివరకు రాజకీయ ఘర్షణలు, హింసాత్మక చర్యలతో అట్టుడికిన సంగతి తెలిసిందే. బిజెపి నేత, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ బర్నాలి గోస్వామిపై పట్టపగలే అదే బిజెపి పార్టీకి చెందిన గూండాలు దాడి చేయడం, లాల్సింగముర ఏరియాలో పెద్ద ఎత్తున విధ్వసం సృష్టించడం వంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొంటూ ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారన్న కథనాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఆందోళన నెలకొంది. ఇదే నేపథ్యంలో బర్నాలి గోస్వామిపై బిజెపి గూండాల దాడి భయాందోళనలను కలిగిస్తోంది. గత ఐదేళ్ళలో త్రిపురలో ఏ ఎన్నికలు కూడా ప్రశాంతంగా, స్వేచ్ఛగా,సక్రమంగా జరగ లేదు. దాంతో ఈసారి ఎన్నికలపై ప్రజల్లో కూడా ఒకరకమైన భయం నెలకొంది. శాంతియుతంగా పోలింగ్ జరిగేలా చూడాలని అన్ని పార్టీల నేతలు కోరుతున్నారు.

స్కాట్లాండ్ మంత్రి నికోలా రాజీనామా

లండన్ : స్కాట్లాండ్ తొలి మంత్రి నికోలా స్టర్జన్ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. లింగమార్పిడులను చట్టబద్ధంగా సులభతరం చేయాలన్న ఆమె ప్రయత్నాలకు తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. "ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని నా మనస్సుకు, మెదడుకు తెలుస్తోంది." అని ఆమె విలేకర్లతో చెప్పారు. 'ఈ నిర్ణయం నాకు, నా పార్టీకి, నా దేశానికి మంచిది.' అని భావిస్తున్నా అని వ్యాఖ్యానించారు. 2014 నుండి స్కాట్లాండ్‌కు ఆమె నాయకత్వం వహిస్తున్నారు. బ్రిటన్‌లో అంతర్భాగంగానే వుండాలని ఆనాటి స్కాట్లాండ్ రిఫరెండం నిర్ణయించింది. అయితే యురోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ వైదొలగినందున మౌలిక నిబంధనల్లో మార్పు వచ్చిందంటూ కొత్తగా ఓటింగ్ నిర్వహించాలని స్కాటిష్ నేషనల్ పార్టీ పట్టుబడుతోంది. అయితే రెండోసారి రెఫరెండం నిర్వహించడానికి బ్రిటన్ ప్రభుత్వం తిరస్కరిస్తూ వస్తోంది.

రుతుస్రావ సెలవుపై వచ్చే వారం విచారించనున్న సుప్రీం

న్యూఢిల్లీ : మహిళలు రుతుస్రావ సమయంలో శలవు తీసుకోవడానికి అవసరమైన నిబంధనలు రూపొందించాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్న పిటిషన్‌ను వచ్చే వారం విచారించేందుకు సుప్రీం కోర్టు బుధవారం అంగీకరించింది. త్వరగా ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్‌ను కోరగా, 24న విచారణకు నిర్ణయించింది. ఢిల్లీ నివాసి శైలేంద్ర మణి త్రిపాఠి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1961లోని సెక్షన్ 14కు అనుగుణంగా ఆదేశాలివ్వాలని ఆమె కోరారు.

చీమలు - శ్రమజీవులు

చీమలండి చీమలు
చక్కని శ్రమజీవులు
కలిసిమెలిసి జీవించే
గొప్ప సంఘజీవులు

చూచుటకు చిన్నవైన
చలాకైన జీవులు
రకరకాల రంగులున్న
భలేభలే చీమలు

సమయపాలనతో
పనులుచేయు జీవులు
సహకార భావనతో
సంచరించు జీవులు

క్రమశిక్షణతో మసలే
కృషీవలులు చీమలు
పొదుపు శుభ్రతలను
పాటించే జీవులు

పారిశుద్ధ్య కార్మికులుగా
పనిచేసే జీవులు
జీవవైవిధ్యానికి
నిజమైన ఆనవాళ్లు

చీమలు చేసిన మేలు
భూమి పైన ఎంతెంతో
చీమలు నేర్పించిన
పాఠాలు ఎన్నెన్నో ..!

- రావిపల్లి వాసుదేవరావు
94417 13136

చుక్కలు కలపండి

చిన్నారులూ , ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.



నేను గీసిన బొమ్మ



ఆద్యంత్ సంగిరెడ్డి,
1వ తరగతి, ఆర్మీ పబ్లిక్ స్కూలు, బొలారం, సికింద్రాబాద్

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జైలు పక్షుల ప్రేమ కథ..

అతనో బందిపోటు.. ఆమెపై హత్యాయత్న అభియోగం.. వెరసి వారిద్దరూ జీవితఖైదీలు.. కర్నాటక హై సెక్యూరిటీ జైల్లో దశాబ్దాల పాటు జైలు జీవితం గడిపారు అంబురాజ్, రేవతి. ఒక ప్లేట్లో భోజనం.. మరో ప్లేట్లో మలం ఎత్తిన దుర్భర జీవితం అతను అనుభవిస్తే.. శానిటరీ నాప్‌కిన్లు లేక జైలు గదిలోనే అట్టలు కట్టిన రక్తపు మడుగు మధ్య ఆమె జీవించింది. ఇంతటి దయనీయ పరిస్థితుల్లోనే వారి మధ్య ప్రేమ పుట్టింది. కొన్నేళ్ల పాటు వారిమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు సాగాయి. ఒకటి, రెండు కాదు.. 400 ఉత్తరాలు వారి ప్రేమకు వారధులయ్యాయి. 'అవి రాసుకునేటప్పుడు తామిద్దరం కలుస్తామని, ఒకరికొకరై జీవిస్తామని కలలో కూడా అనుకోలేదు' అంటున్న వారి ప్రేమ కథ తెలుసుకుందాం.

అంబురాజ్ తమిళనాడు కారుఘుథాపల్లి గ్రామంలో ఆదివాసి తెగకు చెందినవాడు. కొడుకును పోలీసుగా చూడాలని అతని తండ్రి ఆశపడేవాడు. కాని అంబురాజ్ జీవితం మరోలా సాగింది. 'చుట్టూ దట్టమైన అడవి. అక్కడ ఓ ఎత్తైన కొండ మీద ఓ బందిపోటు. అతనే ఈ ఊరిని రక్షిస్తున్నాడ'ని చిన్నప్పటి నుండి కథలు విన్నాడు. తమిళనాడు, కర్నాటక ప్రభుత్వాలకు దొరక్కుండా అడవిలో తలదాచుకుంటున్న ఆ బందిపోటు మరెవరో కాదు.. 'వీరప్పన్'.. వీరప్పన్‌పై నిర్బంధం విధించినప్పుడు వంతులువారీగా అతనికి సాయం చేసిన గ్రామస్తులను, అతని గురించి తెలిసినా చెప్పకుండా ప్రాణాలు కోల్పోయిన గ్రామప్రజలను ప్రత్యక్షంగా చూసిన అంబురాజ్ వీరప్పన్‌పై ఎక్కడలేని అభిమానం పెంచుకున్నాడు. ఎలాగైనా అతన్ని కలవాలని.. మాట్లాడాలని.. ఆశపడ్డాడు. ఆ రోజు రానే వచ్చింది. గొర్రెలు కాసుకుంటూ కొండ దగ్గరకు వెళ్లిన అతని దగ్గరకు వీరప్పన్ వచ్చాడు.. తన బృందంలో సభ్యుడిని చేసుకున్నాడు.. అప్పుడతని వయసు 17. అప్పటి నుండి వీరప్పన్‌కు నమ్మిన బంటుగా మెలిగిన అంబురాజ్ కొన్నేళ్ల తరువాత వీరప్పన్ ఆదేశాల మేరకు ఓ కిడ్నాప్ కేసులో పోలీసులకు లొంగిపోయాడు. 'ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నేను కొద్దికాలంలోనే తిరిగిరావాలి. కాని మూడేళ్లపాటు విచారణ చేసి నేను జీవించి ఉన్నంతకాలం జైలు జీవితం అనుభవించాలని తీర్పు ఇచ్చారు' అంటూ ఆనాటి చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు అంబురాజ్.

జీవితం తలకిందులైంది..

రేవతికి మూడేళ్లున్నప్పుడు తల్లి చనిపోయింది. కొంతకాలానికి తండ్రీ చనిపోయాడు. అమ్మమ్మ దగ్గర పెరిగిన రేవతి ఓ ఇంట్లో పనిమనిషిగా చేరింది. అమ్మమ్మ చనిపోయాక ఆ ఇంటివారితో పాటు బెంగళూరుకు చేరింది. అక్కడ ఆమెను తన యజమాని ఓ వేశ్యాగృహానికి అమ్మేశాడు. 'ఆ క్షణం నా కాళ్ల కింద భూమి కంపించినట్లైంది. నాకెవరూ సాయం చేసేవారు లేరు. అయినా గట్టిగా అరిచాను. అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాను. అప్పుడు ఆ వేశ్యాగృహాన్ని నడిపే మహిళ నా కడుపులో ఒక్క గుద్దు గుద్దింది. నా రెండు చేతులు వెనక్కి విరిచేసింది. చాలాసేపు పెనుగులాడాను. అప్పుడే ఓ పదునైన కత్తి నా చేతికి అందింది. దాంతో ఆమెను అందిన చోటల్లా పొడిచేశాను. రక్తం మడుగులో ఆమె పడిపోయింది. నేను కూడా స్పృహ తప్పాను. మూడు రోజుల తరువాత హాస్పటల్ బెడ్‌పై ఉన్న నన్ను హత్యాయత్న నేరం కింద అరెస్టు చేశారు. అలా ఆ మురికి కూపం నుండి బందీఖానాలోకి వచ్చి పడ్డాను' అంటూ నాటి ఘటన గుర్తుచేసుకుంటున్నప్పుడు రేవతి గొంతు గద్గద ధ్వనితో వినిపించింది. 2003లో రేవతికి 14 ఏళ్ల జీవితఖైదు విధించారు.

ప్రేమ ఇలా మొదలైంది..

రెండు వేర్వేరు జీవితాలు.. వేర్వేరు వెతలు.. ఒకపక్క వీరప్పన్ మరణంతో కుంగిపోయిన అంబురాజ్ వృద్ధులైన తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకోలేకపోతున్నాననే బాధ చాలా సంవత్సరాలు వేధించింది. ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ కూర్చొనేవాడు. ఎవరితోనూ కలవకుండా ఒక్కడే కూర్చొని 150 పుస్తకాలు చదివేశాడు. రేవతి కూడా ఏడాది పాటు ఎవరితో మాట్లాడకుండా ఉండిపోయింది. నవ్వేది కాదు.. ఏడ్చేది కాదు.. తనకెవరూ లేరు.. అదే ఆమె మనసులో బలంగా నాటుకుపోయింది. ఈ ఇరువురి జీవితాలను మార్చింది ఓ థియేటర్ గ్రూపు. ఖైదీల్లో సత్ప్రవర్తన తెచ్చేందుకు ఆ థియేటర్ గ్రూపు అంబురాజ్ ఉంటున్న జైలులో కొన్ని కార్యక్రమాలు చేసింది. అంతకు కొన్ని రోజుల ముందే ఆర్ట్ కళ నేర్పించే సంస్థ అంబురాజ్‌లో ఉన్న కళాకారుడిని గుర్తించి శిక్షణ ఇచ్చింది. పెయింటింగ్‌లు వేయడం దగ్గర నుండి ప్రతి ఒక్కదాన్ని చాలా శ్రద్ధగా నేర్చుకునేవాడు. థియేటర్ గ్రూపు ద్వారా జైలు బయట కూడా చాలా ప్రదర్శనలిచ్చాడు. ప్రతి కళలోనూ రాణిస్తూ అందరికీ తలలో నాలుకలా మారిపోయాడు. ఒకసారి వారు చేసే ఓ ప్రదర్శనలో మహిళ పాత్ర కావాలి. అప్పటివరకు పురుషఖైదీలే ఆ పాత్రలు పోషించినా.. ఈసారి ఆ పాత్ర మహిళైతే న్యాయం చేయగలదని అంబురాజ్ ఆలోచించాడు. మహిళా ఖైదీలను తన ప్రదర్శనలోకి అనుమతించాల్సిందిగా జైలు అధికారులకు ఉత్తరం రాశాడు. సానుకూలంగా స్పందించిన వారు మహిళా ఖైదీలను అనుమతించారు. ఆ బృందంలో రేవతి ఉంది. ఎప్పుడూ మౌనంగా.. ఏదో కోల్పోయినట్లుగా ఉంటున్న రేవతితో మొదట అంబురాజ్ మాటలు కలిపాడు. తన కథ తెలుసుకుని ధైర్యం చెప్పేవాడు. ఐదురోజులకొకసారి ప్రాక్టీస్ నిమిత్తం కలుసుకునే ఈ ఇద్దరూ అలా 11 నెలల పాటు ఓ ప్రదర్శన కోసం శిక్షణ తీసుకున్నారు. 'ఆ సమయంలో మేము మాట్లాడుకుంది తక్కువ. ఉత్తరాల్లో మాత్రం చాలా లోతుగా సంభాషించుకునేవాళ్లం' అంటుంది రేవతి నవ్వుతూ.

2011లో మంచి ప్రవర్తన కారణంగా రేవతి, అంబురాజ్‌కు పెరోల్ దొరికింది. అప్పుడే వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. నాలుగేళ్ల తరువాత రేవతికి పాప పుట్టింది. పాప పుట్టిన మరుసటిరోజే రేవతి తిరిగి జైలుకొచ్చేసింది. ఆరునెలలకు ఆమె శిక్షాకాలం పూర్తయి జైలు నుండి బయటికి వచ్చింది. ఇప్పుడు అంబురాజ్ పరిస్థితి అయోమయంగా వుంది. 'జీవితఖైదు పడిన నేను నా భార్యా పిల్లలను మళ్లీ కలుసుకోగలనా? పసిబిడ్డతో పాటు వృద్ధులైన నా తల్లిదండ్రుల బాధ్యతను కూడా రేవతిపై నెట్టేశాను. ఆమె ఎలా బతుకుతుంది? ఈ ఆలోచనలు నన్ను నిద్రపోనిచ్చేవి కావు' అంటూ గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నాడు అంబురాజ్.

రేవతి విడుదలైన ఏడాదికి అప్పటికే రెండు దశాబ్దాల జైలు జీవితం గడిపిన అంబురాజ్ సత్ప్రవర్తన కింద విడుదలయ్యాడు. ఈ కొత్త జీవితంలో స్నేహితుల సహకారంతో కూరగాయలు, కిరాణా వ్యాపారంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న అంబురాజ్ తను అనుభవించిన జైలు జీవితం, అక్కడి స్నేహితులను ఇప్పటికీ గుర్తుచేసుకుంటాడు. అంతేకాదు తన ఆదివాసీ తెగ జీవితాలను మెరుగుపర్చేందుకు వారికి విద్య, ఉపాధి మార్గాలవైపు నడిచేలా ప్రోత్సహిస్తున్నాడు. ఖైదీలను థియేటర్ ఆర్ట్‌వైపు నడిపించేందుకు తరచూ జైలుకెళ్లి వాళ్లను కలుస్తాడు. రేవతి కూడా భర్త అడుగుజాడల్లో నడుస్తూ 'మా ప్రేమ కథలో మేము మాత్రమే లేం. ఎంతో మంది వ్యక్తులు.. మా జీవితాలను ప్రభావితం చేశారు. ముఖ్యంగా నేను ప్రేమ కోసం ఎంతో పరితపించాను. భర్త, ఇద్దరు పిల్లలతో ఇప్పుడు దాన్ని సమృద్ధిగా అనుభవిస్తున్నాను' అంటోంది.

ఆశలు కోల్పోయిన ఈ ఇద్దరి జీవితాల్లో చిగురించిన ప్రేమ వారికి కొత్త జీవితాన్ని ఇచ్చింది. ప్రేమికుల రోజున వారిరువురూ తమ ప్రేమకథను పంచుకున్నారు.

ప్రభాస్ ఆతిథ్యం భేష్ : తమన్నా

పాన్ ఇండియా హీరో ప్రభాస్ ఆతిథ్యం ఇవ్వడంలో ఆయనకు మించినోళ్లు లేరని ఇండస్ట్రీలో చాలామంది అంటుంటారు. షూటింగ్‌లో ఉన్నప్పుడు తనతో నటించే నటీనటులకు ప్రభాస్ ఇంటి నుంచి రకరకాల రుచికరమైన వంటకాలు వెళ్తుంటాయని ఎంతో మంది సెలబ్రెటీలు చెప్పారు. అంతేనా ప్రభాస్ ఇచ్చే విందును ఫోటోల తీసి అభిమానులతో పంచుకుంటుంటారు. ఈ క్రమంలో హీరోయిన్ తమన్నా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ ఆతిథ్యం గురించి మాట్లాడారు. ప్రభాస్‌కు చాలా మంది అభిమానులున్నారని, అతను తన ఇంటికి వచ్చిన అతిథులను ఎలా చూసుకుంటారో చెప్పారు. ఆయన భోజనానికి పిలిస్తే అందులో కనీసం 30 రకాల వంటకాలు ఉంటాయిని, డబ్బు గురించి ఆలోచించే వ్యక్తి కాదని వెల్లడించింది. అంతేకాకుండా ఒక్క మాటలో చెప్పాలంటే నిజంగా ఒక రాజు ఎలా ఉంటాడో ప్రభాస్‌ను చూస్తే తెలుస్తుందని చెప్పుకొచ్చింది.

'మధుర గతమా..' సాంగ్ రిలీజ్

గుణశేఖర్ దర్శకత్వంలో 3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతోన్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. సమంత కీలకంగా నటిస్తున్న ఈ చిత్రంలో దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించారు. ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఓ ఎమోషనల్ టచ్‌తో సాగుతూ భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా.. అర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

నవ్వొస్తే నవ్వుతూనే ఉంటా ...

పలువురు స్టార్ నటీమణులు ఇటీవల అరుదైన వ్యాధుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. ఆ జాబితాలోకి అనుష్క చేరింది. ప్రస్తుతం ఆమె ఓ విచిత్రమైన సమస్యతో బాధపడుతోంది. ఈ విషయాన్ని అనుష్కనే స్వయంగా వెల్లడించింది. 'నాకో అరుదైన వ్యాధి ఉంది. నవ్వే పరిస్థితి వస్తే పడి పడి నవ్వుతూనే ఉంటాను. దాన్ని అసలు కంట్రోల్ చేసుకోవడం నా వల్ల కాదు. 15 నుంచి 20 నిమిషాల పాటు నవ్వుతూనే ఉంటా. నేను నవ్వడంతో చాలాసార్లు షూటింగ్ కూడా ఆపేయాల్సి వచ్చింది. ఆ గ్యాప్‌లో ప్రొడక్షన్ టీమ్ తమ పనులను చక్క బెట్టుకుంటుంది' అని చెప్పుకొచ్చింది. అనుష్క ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో 'మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టి' అనే చిత్రంలో నటిస్తోంది.

పదేళ్ల తరువాత రీ ఎంట్రీ..

పదేళ్ల తర్వాత మీరా జాస్మిన్ తెలుగులోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. బుధవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా ఆమె నటిస్తున్న కొత్త ప్రాజెక్ట నుండి మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'విమానం' అనే చిత్రంలో ఆమె నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతోంది. జీ స్టూడియోస్, కేకే క్రియేటివ్ వర్క్స్ నిర్మిస్తున్నాయి. 'విమానం టీమ్ తరపున మీరా జాస్మిన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలోకి 10 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్నందుకు ఆమెకు స్వాగతం చెబుతున్నాం' అని చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.

సినిమాతో ప్రేమలో పడ్డాను ..

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్ చిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు. ధనుష్, సంయుక్త జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా. ప్రచార కార్యక్రమాలలో భాగంగా తాజాగా హీరోయిన్ సంయుక్త సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు ముచ్చటిం చారు.

'నేను కేరళలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయిని. చుట్టు పక్కల వాళ్లకి ఏదో ఒక సినిమా చేశానని చెప్పుకోవాలి అనుకున్నాను. మొదటి సినిమా తర్వాత చదువు కోసం ఒక ఏడాది విరామం తీసుకున్నాను. కానీ విధి మళ్ళీ సినిమాల్లోకి తీసుకొచ్చింది. నటిగా సంతృప్తినిచ్చే ఒక్క సినిమా చేస్తే చాలు అనుకుని సినిమాలు చేయడం మొదలు పెట్టాను. ఈ క్రమంలో సినిమాతో ప్రేమలో పడ్డాను. ఇప్పుడు సినిమానే జీవితం అయిపోయిం ది. నటిగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించాలను కుంటున్నాను. తెలుగులో సినిమాలు చేయడం మొదలుపెట్టాక ఇది నా కెరీర్‌లో ఉత్తమ దశ అనిపించింది. డైరెక్టర్ వెంకీ గారు కథ చెప్పగానే ఈ సినిమా ఖచ్చితంగా చేయాలి అనుకున్నాను. కథ చాలా బాగుంది, అందులో నా పాత్ర కూడా నచ్చడంతో వెంటనే అంగీకరించాను. ఇందులో నేను తెలుగు పల్లెటూరి అమ్మాయి పాత్ర పోషించాను. ఇక్కడ పరిస్థితులు ఎలా ఉంటాయి? ఎలా ప్రవర్తిస్తారు? అనేది తెలుసుకోవడం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని గ్రామాలకు వెళ్ళాను. టీచర్ల చీరకట్టు ఎలా ఉంటుంది? వాళ్ళ మాట్లాడే తీరు ఎలా ఉంటుంది? ఇలాంటివన్నీ గమనించాను' అంటున్నారు.

అదరగొట్టిన అమ్మాయిలు

వెస్టిండీస్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు
ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్

కేప్‌టౌన్: ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 7వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా.. బుధవారం జరిగిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 118పరుగులు చేసింది. ఛేదనలో టీమిండియా 18.1 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 119పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో గ్రూప్-బిలో భారత్ 4పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది. తొలుత టీమిండియా స్పిన్నర్ దీప్తి శర్మ(3/15) కట్టుదిట్టంగా బౌలింగ్ చేసింది. ఆ తర్వాత రేణుక, పూజా ఒక్కో వికెట్‌తో చెలరేగడంతో విండీస్ జట్టు భారీస్కోర్ చేయలేకపోయింది. ప్రత్యర్ధి జట్టులో ఓపెనర్ టేలర్(42), క్యాంప్‌బెలె(30) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. కెప్టెన్ హేలీ మాథ్యూస్(2), హెన్రీ(2), ఫ్లెచర్(0) నిరాశపర్చారు. స్టాఫానీ టేలర్, షెమైన్ రాణిండంతో జట్టు గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ మూడు వికెట్లతో మెరవగా.. రేణుక సింగ్, పూజ వస్త్రాకర్ తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో ఓపెనర్ మంధాన(10), జెమీమా రోడ్రిగ్స్ నిరాశపర్చగా.. షెఫాలీ వర్మ (28; 23బంతుల్లో 5ఫోర్లు), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (33; 42బంతుల్లో 3ఫోర్లు), రిచా ఘోష్ (44నాటౌట్; 32బంతుల్లో 5ఫోర్లు) రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. విండీస్ బౌలర్లలో కరిష్మా రెండు వికెట్లు పడగొట్టగా.. హేలీ మాథ్యూస్, హెన్రీ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన దీప్తి శర్మ అంతర్జాతీ య టీ20ల్లో వంద వికెట్ల మైలురాయిని అందుకుంది. టి20ల్లో ఈ ఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా దీప్తి శర్మ నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దీప్తి శర్మకు లభించింది.

రెండో మ్యాచ్‌లోనూ ఆస్ట్రేలియా గెలుపు

గ్రూప్-ఏలో ఆస్ట్రేలియా జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. మంగళ వారం రాత్రి బంగ్లాదేశ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 107చేస్తే.. ఛేదనలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 111పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వెరేహామ్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు..

వెస్టిండీస్ మహిళల ఇన్నింగ్స్: మాథ్యూస్ (సి)రీచా (బి)పూజ 2, టేలర్ (ఎల్‌బి)దీప్తి 42, క్యాంప్‌బెల్లె (సి)మంధాన (బి)దీప్తి 30, హెన్రీ (రనౌట్) మంధాన/రీచా 2, ఛేడియన్ నేషన్ (నాటౌట్) 21, గజ్నబి (బి)రేణుక 15, ఫ్లెచర్ (బి)దీప్తి 0, విలియమ్స్ (నాటౌట్) 2, అదనం 4. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 118పరుగులు. **వికెట్ల పతనం:** 1/4, 2/77, 3/78, 4/79, 5/114, 6/115 **బౌలింగ్:** రేణుక 4-0-22-1, పూజ 4-1-21-1, గైక్వాడ్ 4-0- 30-0, దీప్తి 4-0-15-3, షెఫాలీ 1-0-5-0, రాధా 1-0-8-0, దేవిక వైద్య 2-0-16-0

ఇండియా మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (సి)ఫ్లెచర్ (బి)రామ్‌హట్రాక్ 28, స్మృతి మంధాన (స్టంప్) విలియమ్స్ (బి)రామ్‌హట్రాక్ 10, రోడ్రిగ్స్ (సి అండ్ బి) మాథ్యూస్ 1, హర్మన్‌ప్రీత్ కౌర్ (సి)క్యాంప్‌బెలె (బి)హెన్రీ 33, రీచా ఘోష్ (నాటౌట్) 44, దేవిక వైద్య (నాటౌట్) 0, అదనం 3. (18.1 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 119పరుగులు **వికెట్ల పతనం:** 1/32, 2/35, 3/43, 4/115 **బౌలింగ్:** క్యాంప్‌బెలె 2.1-0-27-0, హెన్రీ 3-1-21-1, మాథ్యూస్ 4-0-12-1, రామ్‌హట్రాక్ 4-0-14-2, ఫ్లెచర్ 2-0-24-0, సాల్మన్ 2-0-11-0, గజ్నబి 1-0-10-0

కాకినాడలో జాతీయ హాకీ మహిళా పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

13వ హాకీ ఇండియా సీనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు కాకినాడ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలో బుధవారం ప్రారంభమయ్యాయి. 24వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మొత్తం 26 జట్లు, 268 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. తొలుత కలెక్టర్ కృతికా శుక్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హాకీ ఆంధ్రప్రదేశ్ సలహాదారు ఎం.నిరంజన్‌రెడ్డి హాకీ ఇండియా పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రాంబాబు, మంజు రాణి జాతీయ రికార్డులు

రాంచీ: ఓపెన్ నేషనల్ రేస్ వాకింగ్ కాంపిటీషన్‌లో మరో రెండు జాతీయ రికార్డులు నమోదయ్యాయి. 35కి.మీ. రేస్ వాకింగ్‌లో బుధవారం రాంబాబు, మంజు రాణి జాతీయ రికార్డులను నెలకొల్పారు. మంజు 35కి.మీ. రేస్ వాకింగ్‌ను 2గంటల 57నిమిషాల. 54సెకన్లలో గమ్యానికి చేరి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో గత ఏడాది జాతీయ క్రీడల్లో ఆమె పేర ఉన్న 3గంటల 04సెకన్ల జాతీయ రికార్డును బ్రేక్ చేసింది. ఇక రాంబాబు 2గంటల 31నిమిషాల, 36సెకన్లలో గమ్యానికి చేరి 2022లో తన పేర ఉన్న 2:36.34సెకన్ల రికార్డును బ్రేక్ చేశాడు.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68